వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 109 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2024 | వెల : రూ 10/-



## హైడ్రా అంటే భద్రత..భరోసా

- హైడ్రాను బూచిగా చూపి తప్పుడు ప్రచారం
- ప్రభుత్వ స్థలాలు, చెరువులు రక్షించుకోవాల్సిందే
- హైడ్రాలాంటి వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదు
- కబ్జాల వెనక ఎందరో పెద్దలు ఉన్నారు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ

హైదరాబాద్, ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే బాధ్యత హైడ్రాకు ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి -మిగతా 3లో



## అన్ని సేవలు కలిపి డీజీటల్ కార్డులు

- రేషన్ కార్డు వివరాల ఆధారంగా రూపకల్పన
- మహిళల పేరుతో జారీకి సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్,
ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డుల స్థానంలో అన్ని సేవలనూ కలిపి ఒకే ఫ్యామిలీ డిజిటల్ కార్డు కిందకు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై సిఎం రేవంత్ సమీక్షించి పథకాన్ని ముందుకు తీసుకుని వెళ్లాలని సూచిచారు. -మిగతా 3 లో



## మూసీ నిర్వాసితుల్ని అని విధాలుగా ఆదుకుంటాం

- మూసీ సుందరీకరణతో మారనున్న భాగ్యనగరం
- వర్షాకాలంలో వరదలు రాకుండా విస్తరణ
- ఇప్పటికే ప్రణాళికలు రూపొందించిన ప్రభుత్వం
- కార్పోరేషన్ ఎండి దానకిశోర్ వెల్లడి

హైదరాబాద్,
మూసీ నిర్వాసితుల్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దాన కిషోర్ తెలిపారు. మూసీ సుందరకీరణ అవసరమని, హైదరాబాద్ అభివృద్ధిలో అది ఓ భాగమని అన్నారు. దీనికి అందరూ సహకరించాలని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు, నిర్వాసితుల తరలింపు, బాధితుల ఆందోళన తదితర అంశాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.గతంలో మూసీకి వరదలు భారీగా వచ్చేవి, అప్పట్లోనూ నిర్వాసితులను -మిగతా 3 లో



## నిర్మలా సీతరామన్‌పై కేసు నమోదు

- ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశం

బెంగళూరు :కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కోర్టు షాక్ ఇచ్చింది. ఎన్నికల బాండ్ల నేపథ్యంలో బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో నిర్మలా సీతారామన్‌పై కేసు నమోదు చేయాలని బెంగళూరులోని తిలక్ నగర్ -మిగతా 3 లో

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తాం

ఎన్నికల ప్రచారంలో ప్రియాంక హామీ



శ్రీనగర్,
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని ఆ పార్టీ నేత ప్రియాంక గాంధీ వాద్రా తెలిపారు. దేశవ్యాప్తంగా భావోద్వేగాలను రాజేయడానికి జమ్మూకశ్మీర్‌ను ఓ పావుగా భాజపా వాడుకుంటోందని ఆరోపించారు. -మిగతా 3 లో

## దుమారం రేపుతున్న జగన్ వ్యాఖ్యలు

- హిందూమతం..డిక్లరేషన్‌పై జగన్ అక్కసు
- మండిపడ్డ తెలుగుదేశం మంత్రులు



అమరావతి,
హిందూమం, తిరుమల డిక్లరేషన్‌పై మాజీ సిఎం, వైకాపా అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం చెలరేగుతోంది. జగన్ అహంకారపూరిత వైఖరిని ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారు. 'వాట్ కైండ్ ఆఫ్ కంట్రీ వుయ్ ఆర్ లివింగ్ ఇన్. వాట్ కైండ్ ఆఫ్ సెక్యులరిజమ్ -మిగతా 3 లో

-మిగతా



## కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోంది

- హైడ్రా కూల్చివేతల్లో అంతా హిందూ బాధితులే
- కేంద్రమంత్రి బండి సంజ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,
చెరువుల్లో అక్రమ నిర్మాణాలపై ఫోకస్ పెట్టిన హైడ్రా జెట్‌స్పీడులో కూల్చివేతలు చేపట్టింది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పేదలకు చెందిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో హైడ్రాపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా హైడ్రా కూల్చివేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. హైడ్రా తీరుపై కేంద్ర మంత్రి స్వయంగా పాట పాడి వినిపించారు. 'పారాణి ఇంకా ఆరలేదు. తోరణాల కల వాడనేలేదు అంటూ పాట పాడి సెటైర్లు విసిరారు. ఇప్పటి వరకు జరిగిన కూల్చి వేతలన్నీ హిందువులవే అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ముస్లింలకు సంబంధించిన -మిగతా 3 లో

## పేదలకు న్యాయం దక్కేలా చూడండి

- న్యాయవ్యవస్థలోనూ కృత్రిమ మేధ అమలు
- నల్సార్ విద్యార్థులకు డిగ్రీలు, బంగారు పతకాలు ప్రదానం
- నల్సార్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము



హైదరాబాద్,
ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం సాంకేతికంగా ఎన్నో మార్పులు వస్తున్నాయని, న్యాయ వ్యవస్థ కూడా కృత్రిమమేధను మరింత ఉపయోగించుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. కృత్రిమ మేధ పేదలకు అందుబాటులోకి రావాలని, వారికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. ధనికులతో పోలిస్తే పేదలు న్యాయం పొందలేక పోతున్నారని.. మెరుగైన సమాజం కోసం ఈ విధానంలో మార్పు రావాలని రాష్ట్రపతి -మిగతా 3 లో



## కాంగ్రెస్‌లో బీసీలకు పెద్దపీట

- త్వరలోనే కార్యవర్గం కూర్పుపై చర్చిస్తా
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్,
భవిష్యత్‌లో బీసీలకే ఎక్కువ సీట్లు ఇస్తామని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గాంధీభవన్‌లో మీడియా ప్రతినిధులతో మహేష్ కుమార్ గౌడ్ చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే టీపీసీసీ కార్యకర్గ విస్తరణ చేపడతామని.. డీసీసీ బాధ్యతలు ఎమ్మెల్యేలకు ఇవ్వాలనే ప్రతిపాదన ఉందని వెల్లడించారు. పీసీసీ కార్యకర్గ విస్తరణపై త్వరలోనే ఏఐసీసీ పెద్దలను కలుస్తామని పేర్కొన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేల చేరికలతో స్థానిక కాంగ్రెస్ నేతలు -మిగతా 3లో

www.prajaswecha.com
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA

# వయోవృద్ధుల హక్కులు,సంరక్షణ చట్టం పై అవగాహన

జగిత్యాల టౌన్,
అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంను పురస్కరించుకొని వారోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా స్థాయి వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం పై అవగాహన సదస్సు కార్యక్రమం స్థానిక పెన్షనర్ భవన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలో సఖి లీగల్ కౌన్సిలర్ లావణ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం, 2007 కి ముందు, హిందూ దత్తత పోషణ చట్టం, 1956 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదేనన్నారు . ఈ విషయంలో పిల్లలను అడిగే హక్కు తల్లిదండ్రులకు ఉందని తల్లిదండ్రులను తమను తాము పోషించుకోలేని స్థితిలో ఉన్నప్పుడు, చట్టమే వారి పోషణ కయ్యే ఖర్చులను పిల్లల నుంచి ఇప్పిస్తుందని లావణ్య చెప్పారు. వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ చట్టం గురించి




వయోవృద్ధులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ చంద్రమోహన్, మహిళా సాధికారత కేంద్రం డిస్టిక్ కో ఆర్డినేటర్ అశ్విని, హేమశ్రీ, జగిత్యాల జిల్లా పెన్షనర్స్ ప్రధాన కార్యదర్శి కరబూజ రవీందర్ , వైద్య బాలమురళీకృష్ణ , కొలుచాల రవీందర్ , కమిటీ మెంబర్స్ కంటే అంజయ్య, ప్రభాకర్ రావు,జి . గంగాధర్,జి . చిన్న రాజయ్య, సి . గంగాధర్,ఎస్ . గంగారాం, కే వెంకట్ రమణ, మిస్సాక్ అహ్మద్ మరియు,పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మూసీ సుందరీకరణలో రేవంత్ రెడ్డి ఘరానా మోసం

**మూడింతలు అంచనాల పెంపు వెనక కుట్రలు: కెటిఆర్**

హైదరాబాద్,
మూసీ సుందరీకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి ఘరానా మోసానికి దిగారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు( ఆరోపించారు. మూసీ సుందరీకరణకు అంచనాలు అమాంతంగా ఎందుకు పెంచారని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. రూ.50 వేల కోట్ల అంచనాలను రూ.1.50 లక్షల కోట్లకు ఎందుకు పెంచారన్నారు. మూసీ ద్వారా ఎంత మందికి తాగునీరు, సాగునీరు ఇస్తారని ప్రశ్నించారు. ' మొన్న.. 50 వేల కోట్లు అయితదన్నరు. నిన్న.. 70 వేల కోట్లు వెచ్చిస్తామన్నరు. నేడు.. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తామంటున్నరు. తెలంగాణ రైతుల తలరాతను మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ. 80 వేల కోట్లయితేనే గల్లీ నుంచి ఢిల్లీదాకా గగ్గోలుపెట్టింది కాంగ్రెస్. మరి.. సుందరీకరణకే.. రూ.లక్షా యాభై వేల కోట్లా..! పదిహేను పక్కన ఇన్ని సున్నాలా..!!



ఇంతకీ మూసీ ప్రాజెక్టుతో.. మురిసే రైతులెందరు..! నిల్వ ఉంచే టీఎంసీలెన్ని..! సాగులోకి వచ్చే ఎకరాలెన్ని..!! పెరిగే పంటల దిగుబడి ఎంత..!! తీర్చే పారిశ్రామిక అవసరాలెంత..!!! కొత్తగా నిర్మించే భారీ రిజర్వాయర్లెన్ని..!!! పుట్టిన గడ్డపై.. మమకారం లేని.. ముఖ్యమంత్రి గారికి.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకన్నా.. మూసీ ప్రాజెక్టుపైనే ఎందుకింత మక్కువ ?? చివరిదశలో ఉన్న ప్రాజెక్టును పక్కనపెట్టి.. కోల్డ్ స్టోరేజీలోకి నెట్టి మూసీ చుట్టే ఎందుకింత మంత్రాంగం..?? లండన్ లోని థేమ్స్ లాగా మారుస్తామనే వ్యూహం వెనక థీమ్ ఏంటి ? ఏంటి మూడింతలు పెంచిన మూసీ అంచనా వ్యయం కాంగ్రెస్ ధనదాహానికి సజీవ సాక్ష్యం. తట్టెడు మన్ను తీయకముందే.. కోట్లు తన్నుకుపోయే కుట్రకు తెరతీస్తే భరించం. 'మూసీ రివర్ ఫ్రంట్' పేరిట..బ్యాక్ డోర్ లో జరుగుతున్న బాగోతాన్ని తెలంగాణ సమాజం అనుక్షణం గమనిస్తోంది. కుంభకోణాల కాంగ్రెస్ కు కర్రుగాల్చి వాతపెడుతుంది' అని కేటీఆర్ హెచ్చరించారు. మూడింతలు పెంచిన అంచనా వ్యయం కాంగ్రెస్ ధన దాహానికి సజీవసాక్ష్యం' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# స్థానిక సమస్యలపైనా పోరాడుతుండాలి

**బిజెపి సభ్యత్వ నమోదు లక్ష్యం చేరుకోవాలి**
**పార్టీ శ్రేణులకు బిజెపి అధ్యక్షుడు నడ్డా సూచన**
**ముఖ్య నేతలతో సభ్యత్వంపై హైదరాబాద్‌లో సమావేశం**

హైదరాబాద్,
15 రోజుల్లో నిర్దేశించుకున్న సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. బేగంపేట హరిత ప్లాజాలో జరిగిన భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి నడ్డా ముఖ్యఅథిగా హాజరయ్యారు. పార్టీ సభ్యత్వ నమోదుపై దేశ వ్యాప్తంగా పర్యటిస్తున్న ఆయన.. శనివారం పాట్నా నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట చేరుకున్నారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పోటీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు రాష్ట్ర పదాధికారులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న పార్టీ సభ్యత్వ నమోదుపై ఆరా తీశారు. తెలంగాణలో 50లక్షల సభ్యత్వ నమోదు లక్ష్యంగా పెట్టుకోగా.. లక్ష్యానికి మించి చేయాలని దిశానిర్దేశం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి 77 లక్షల ఓట్లు, 8 ఎంపీ సీట్లు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. 77లక్షల ఓట్లు వచ్చినప్పుడు 50 లక్షల సభ్యత్వం అంత కష్టమేమీ కాదని.. అన్ని వర్గాలను కలిసి



సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. అత్యధిక సభ్యత్వం నమోదు చేయించిన వారికే పదవులు దక్కుతాయని స్పష్టం చేశారు. సభ్యత్వ నమోదుతో పాటు స్థానిక సమస్యలపై పోరాటం చేయాలని దిశా నిర్దేశర చేశారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం తీసుకోవాల్సిన అంశాలపై జేపీ నడ్డా ఆరా తీసినట్టు సమాచారం. అలాగే ప్రజాసమస్యలపై పోరాటం చేయాలని నడ్డా సూచించారు. పార్టీ లైన్ దాటకుండా ఎప్పటికప్పుడు.. అధిష్ఠానం నిర్ణయానికి అనుగుణంగా పనిచేయాలని నడ్డా హితవు పలికారు. పార్టీలో ఎలాంటి గ్రూపు రాజకీయాలకు అవకాశం లేదని నడ్డా హెచ్చరించారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నేతలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని జేపీ నడ్డా ఆదేశించారు. అత్యధిక సభ్యత్వ నమోదు చేయించిన వారికే పదవులు దక్కుతాయని నడ్డా స్పష్టం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం అంశాలపై ఆరా తీశారు. ఈ సమావేశానికి రాష్ట్ర సభ్యత్వ ఇన్‌చార్జి అరవింద్ మీనన్, సంస్థగత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, బండి సంజయ్, లక్ష్మణ్, ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్, కాటిపల్లి వెంకట రమణారెడ్డి హాజరయ్యారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జేపీ నడ్డాపై ఎంపీ ఈటల రాజేందర్ అసహనం వ్యక్తం చేశారు. సభ్యత్వ నమోదులో టైం గడువు విధించడం సరికాదని ఈటల రాజేందర్ అన్నారు పార్టీ అధిష్ఠానం ఇచ్చిన టార్గెట్ పూర్తి చేస్తామని ఈటల రాజేందర్ తెలిపారు.

# కల్తీ నెయ్యిపై విచారణ

**తిరుపతి చేరుకున్న సిట్ బృందం**



తిరుపతి
తిరుమల లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యి కల్తీ విచారణ కోసం ఏర్పడిన ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ తిరుపతికి చేరుకుంది. సిట్ అధిపతి, ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి రేణిగుంట విమానాశ్రయం నుంచి నేరుగా తిరుమల వెళ్లనున్నారు. ఇప్పటికే విశాఖ డీఐజీ గోపినాథ్ జెట్టి, కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజు తిరుపతికి చేరుకున్నారు. వందే భారత్ రైలులో ఇద్దరు డీఎస్పీలు సీతారామారావు, శివనారాయణ స్వామి, ఉమా మహేశ్వర్ (విజయవాడ), సూర్యనారాయణలు సీఐ సత్యనారాయణ (అన్నమయ్య జిల్లా) తిరుపతికి చేరుకున్నారు. సిట్‌లో సభ్యుడు తిరుపతి అడ్మిన్ ఎఎస్పీ వెంకటరావు స్థానికంగా ఉంటూ విచారణకు సహకరించనున్నారు. ముందుగా పోలీసు గెస్టు హౌస్‌కు చేరుకున్న సిట్ బృందం.. ఆపై తిరుపతి పోలీస్ గెస్ట్ హౌస్ నుంచి తిరుమలకు బయలుదేరి వెళ్లారు. తిరుమలకు వెళ్లి టీటీడీ ఈవో, అడిషనల్ ఈవోలని సిట్ బృందం కలువనుంది. ఆపై తిరుమలలో శ్రీవారిని సిట్ బృందం సభ్యులు దర్శించుకోనున్నారు. ఆ తరువాత తిరుమల అన్నమయ్య భవన్ సిట్ సమావేశం కానుంది.

# సుప్రీంకు చేరిన తిరుమల లడ్డూ వ్యవహారం

**సిబిఐ విచారణ కోరుతూ పిటిషన్లు**





న్యూఢిల్లీ,
తిరుమల లడ్డూ వివాదం సుప్రీంకోర్టుకు చేరింది. లడ్డూ వివాదంపై సీబీఐ విచారణకు ఆదేశించాలని బీజేపీ నేత సుబ్రహ్మణ్యస్వామి, టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పిటిషన్లు దాఖలు చేశారు. వీరిద్దరూ వేర్వేరుగా పిల్స్ దాఖలు చేశారు. అయితే ఈనెల 30న దీనిపై సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. సోమవారం జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈ విచారణ జరగనుంది. తిరుమల లడ్డూ వ్యవహారంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలపై విచారణ చేయాలని సుబ్రహ్మణ్యస్వామి విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని సుబ్రహ్మణ్యస్వామి కోరారు. విచారణ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో గానీ, నిపుణులతో గానీ విచారణ చేయించాలని వైవీ సుబ్బారెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు.

# డిసిఎం వ్యాన్ బోల్తా

**16 గోవులు మృత్యువాత**




జనగామ,
ఆవుల లోడుతో వెళ్తున్న డిసిఎం వ్యాను బోల్తాపడిన సంఘటనలో 16గోవులు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటన జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వావిలాల శివారులో ఆవుల లోడుతో వెళ్తున్న డిసిఎం వ్యాన్ అదుపు తప్పి బోల్తాపడిన ఘటనలో 16 ఆవులు మృతి చెందాయి. కొన్ని ఆవుల తీవ్రంగా గాయపడ్డాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి సహాయక చర్యలు చేపట్టారు. డిసిఎంను అతివేగంగా నడపడంతోనే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. హైదరాబాద్ నుంచి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో ఈ ప్రమాదం జరిగిందా? లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ ఫుల్

**మరిన్ని యార్డుల కోసం జిహెచ్ఎంసి అన్వేషణ**
**నగరం చుట్టుపక్కల పలు భూముల గుర్తింపు**

హైదరాబాద్,
హైదరాబాద్ ప్రజలు ఊడ్చి పడేసిన చెత్తతో జవహర్ నగర్ డంపింగ్ యార్డు నిండిపోయింది. ఇప్పటికే కిలోమీర్ల పరిధిలో కంపు కోడుతోంది. ఈ క్రమంలో మరిన్ని డంపింగ్ యార్డుల అవసరం ఏర్పడింది. దీంతో మహానగరం చుట్టూ డంపింగ్ యార్డులు ఏర్పాటు చేసేందుకు జీహెచ్ఎంసీ కసరత్తు చేస్తోంది. జవహర్‌నగర్ డంపింగ్ యార్డుపై



వ్యర్థాల భారం తగ్గించేలా ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించారు. ఆ భూములను బల్దియాకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి, సంగారెడ్డి కలెక్టర్లకు కమిషనర్ ఆమ్రపాలి లేఖ రాశారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని లేఖలో కోరారు. ప్యారానగర్‌తో పాటు రంగారెడ్డి జిల్లా తలకొండపల్లిలోని ఖానాపూర్, సంగారెడ్డి పటాన్‌చెరు మండలంలోని లక్డారం, దుండిగల్, చౌటుప్పల్‌లోని మల్కాపూర్ ప్రాంతాల్లో భూములను డంపింగ్ యార్డు ఏర్పాటుకు గుర్తించారు. పరిసర ప్రాంతాల ప్రజలకు దుర్వాసన రాకుండా, పర్యావరణంపై ప్రభావం పడకుండా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో వ్యర్థాల పునర్వినియోగం, నిర్వహణ చేపడతామని అధికారులు చెబుతున్నారు. ఇందులో భాగంగా తడి చెత్త నుంచి బయో గ్యాస్, సేంద్రియ ఎరువులు, పొడి చెత్త నుంచి విద్యుదుత్పత్తికి ఏర్పాట్లు చేయనున్నారు. ప్యారానగర్‌లోని 152 ఎకరాల స్థలాన్ని డంపింగ్ యార్డు కోసం గతంలో గుర్తించారు. రహదారి, ఇతరత్రా నిర్మాణ పనులూ ప్రారంభించారు. స్థానికులు అడ్డుకోవడంతో తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇక్కడ 15 మెగావాట్ల సామర్థ్యంతో చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేసే ఎ÷-లాంట్‌ను నిర్మించాలని భావిస్తున్నారు. రోజూ 270 టన్నుల తడి చెత్తతో బయోగ్యాస్ ఉత్పత్తికి ఏర్పాటుచేయనున్నారు. చెత్తనూ భూగర్భంలోని బంకర్‌లో వేసి తడి, పొడి చెత్తగా వేరు చేస్తామని అధికారులు చెబుతున్నారు. కాగా, ప్రస్తుతం నగరంలో రోజూ 7,500 మెట్రిక్ టన్నుల చెత్త వెలువడుతోంది.

## అన్ని సేవలు కలిపి డీజీటల్ కార్డులు

(మొదటి తరువాయి)

ఈ క్రమంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ, విధివిధానాలపై సీఎం రేవంత్ రెడ్డి శనివారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం జారీ చేసే ఫ్యామిలీ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తిస్తామని తెలిపారు. కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలున్నింటినీ కార్డు వెనుక పొందుపర్చాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ డేటా ఆధారంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం కుటుంబాలను నిర్ధారిస్తామని పేర్కొన్నారు. అక్టోబర్ 3వ తేదీ నుండి పైలెట్ ప్రాజెక్ట్‌గా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిజిటల్ కార్డులోనే రేషన్, ఆరోగ్య, ఇతర పథకాలకు సంబంధించి లబ్దిదారుల వివరాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, సీఎస్ శాంతి కుమారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నిర్మలా సీతరామన్‌పై కేసు నమోదు

(మొదటి తరువాయి)

పీఎస్ పోలీసులను ప్రత్యేక న్యాయస్థానం ఆదేశించింది. ఈ ఆరోపణల కారణంగా జ్ఞానదికార్ సంఘర్ష పరిషత్ సంస్థ సహా అధ్యక్షుడు అదర్ష్ అయ్యార్ తిలక్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఈ ఫిర్యాదు స్వీకరించేందుకు తిలక్ నగర్ పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గతేడాది ఏప్రిల్‌లో చట్టసభ ప్రతినిధుల కోర్టులో ఆయన పిటిషన్ దాఖలు చేశారు. దాంతో ఈ పిటిషన్‌పై శుక్రవారం కోర్టు విచారణ చేపట్టింది. అందులోభాగంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోర్టు ఆదేశించింది. అనంతరం ఈ కేసు విచారణను అక్టోబర్ 10వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. ఈ కేసులో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, ఈడీ ఉన్నతాధికారులు, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కర్ణాటక బీజేపీ అగ్రనేతలు నళిని కుమార్ కతీల్, విజయేంద్రలకు వ్యతిరేకంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోంది

(మొదటి తరువాయి)

ఏ ఒక్క బిల్డింగ్ కూల్చలేదన్నారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోందని అన్నారు. హైడ్రాకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కానీ హైడ్రా నిర్ణయం వల్ల పేదలు రోడ్డున పడ్డారని మండిపడ్డారు. రేపు మూసీ వల్ల పేద ప్రజలకు తీరని అన్యాయం జరగనుందన్నారు. మూసి పేరిట లేని ఇబ్బందులు తెస్తున్నారని తెలిపారు. గతంలో ఒకాయన ఇలా అని ఫామ్ హౌస్ లో పడుకున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. జీతాలు ఇవ్వడానికి, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలకు డబ్బులు లేవని.. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్తిగా డౌన్ అవుతుందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఒకటే గతి పడుతుందని హెచ్చరించారు. తెలంగాణ మరో శ్రీలంక కాబోతోందంటూ కేంద్రమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ నిధులే అంశంగా ఎన్నికలకు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సిద్ధమా అంటూ సవాల్ విసారారు. గతంలో ఇచ్చిన నిధులపై లోకల్ బాడి ఎన్నికలకు రావాలి అంటూ రెండు పార్టీలకు బండి ఛాలెంజ్ విసిరారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని మనవి చేశారు. అలాగే హిందువులపై జగన్ మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి నైతికంగా ఫెయిల్ అయ్యారన్నారు. మక్కా , వాటికన్ సిటీలకు వెళితే కొన్ని నిబంధనలు ఉంటాయని.. దానిమీద మాట్లాడే దమ్ము జగన్మోహన్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. హిందువులపై మాట్లాడి జగన్‌మోహన్ రెడ్డి మరింత అపవాదు మూటగట్టు కున్నారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దళితులకు గుడి ప్రవేశం ఇవ్వలేదని.. అదే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఫాలో అవుతున్నారన్నారు. మదర్సలపై మాట్లాడే అర్హత ఒవైసీకి లేదన్నారు. ఓల్డ్ సిటీ న్యూ సిటీ ఎందుకు కాలేదని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్.. బండి సంజయ్‌ను బచ్చగాడు అన్నాడు.. బచ్చగాడి దమ్ము ఏంటో చూశారు అంటూ బండి సంజయ్ పేర్కొన్నారు.

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తాం

(మొదటి తరువాయి)

జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో భాగంగా ఇక్కడి నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో శనివారం ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా మోదీ, అమిత్ షాపై విరుచుకుపడ్డారు. జమ్మూకశ్మీర్ పట్ల కాంగ్రెస్‌కు స్పష్టమైన విధానం ఉందని ప్రియాంక గాంధీ అన్నారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని చెప్పారు. దర్బార్ సంప్రదాయాన్ని (సీజన్ వారీగా జమ్మూ, శ్రీనగర్ మధ్య ప్రభుత్వ కార్యాలయాల మార్పిడి) పునరుద్ధరిస్తామని చెప్పారు. జమ్మూకశ్మీర్ పౌరుల హక్కులను కాపాడుతామని, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హమీ ఇచ్చారు. తన నాన్నమ్మ ఇందిర గాంధీకి జమ్మూకశ్మీర్‌తో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆమె హత్య కావడానికి నాలుగైదు రోజుల ముందు కశ్మీర్ అందాలను చూడాలనుకుంటున్నట్లు తమతో పేర్కొన్నారని ప్రియాంక ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌లో బీసీలకు పెద్దపీట

(మొదటి తరువాయి)

ఇబ్బంది పడుతున్నది వాస్తవమేనని.. కొత్త పాత నేతల మధ్య సమన్వయం కోసం ప్రయత్నిస్తు న్నామని చెప్పారు. మల్లన్న సాగర్ బాధితులకు న్యాయం చేయాలన్న బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మల్లన్న సాగర్ బాధితుల కన్నీళ్లు హరీష్ రావుకు కనిపించలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మల్లన్న సాగర్ నిర్వాసితులను పరామర్శించేందుకు మేము వెళ్తే మమ్మల్ని పోలీసులు అరెస్ట్ చేయలేదా అని నిలదీశారు. మల్లన్న సాగర్ బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలా న్యాయం చేస్తోందన్నారు. హైడ్రా, మూసీ అభివృద్ధితో సామాన్యులకు కొంత ఇబ్బందైనా.. హైదరాబాద్ మొత్తానికి లాభం జరుగుతుందని స్పష్టం చేశారు.

# హైడ్రా అంటే భద్రత..భరోసా

(మొదటి తరువాయి)

ఇళ్లు, విల్లాలు కట్టుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. పరిశుభ్రమైన వాతావారణం ఉండాలంటే చెరువులను రక్షించుకోవాల్సి ఉందన్నారు. ఎండి దానకిశోర్‌తో కలసి శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.కొన్ని కట్టడాలు కూల్చితే హైడ్రా బాగా పనిచేస్తోందని కితాబు ఇచ్చారు. ఇప్పుడేమో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అక్రమకట్టడాలను మాత్రమే కూల్చివేశాం. అమీన్‌పూర్‌లో ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంతం అయ్యాయి. అమీన్‌పూర్‌లో ఒక ఆసుపత్రిపై అధికారులు గతంలో చర్యలు తీసుకున్నా మళ్లీ నిర్మించారు. ఆ ఆసుపత్రిని కూల్చిన సమయంలో అందులో రోగులెవరూ లేరు. వీడియోకూడా రికార్డు చేశాం. ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశాం.. దాని పక్కన ఉన్న గుడిసెలను కూల్చలేదు. ప్రజలు నివసిస్తున్న భవనాలను ఎక్కడా కూల్చలేదని వివరించారు. ముందస్తు సమాచారం ఇచ్చినా కొందరు ఖాళీ చేయడంలేదు. సరైన సమయం ఇచ్చిన తర్వాతే ఆక్రమణలు కూల్చివేస్తున్నాం. ఇటీవల కూకట్‌పల్లి నల్ల చెరువులో ఆక్రమణలు కూల్చివేశాం. పేదలు, మధ్యతరగతి ప్రజలు చెరువులు ఆక్రమించరు. అక్రమ కట్టడాల వెనుక పెద్దవాళ్లు ఉన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకే ముఖ్యమంత్రి హైడ్రాను తీసుకొచ్చారు. చెరువులు, నాలాలు కబ్జా చేస్తుంటే చూస్తూ ఊరుకోం. ఇప్పుడు కాకపోతే.. ఇంకెప్పుడు చెరువులు నాలాలను కాపాడుకోలేం. పేదలకు ఇబ్బంది చేయాలనేది హైడ్రా అభిమతం కాదు. ఒవైసీ, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డికికి చెందిన కాలేజీలపై ఫిర్యాదులు వచ్చాయి. విద్యా సంవత్సరం నష్టపోతారనే వాటిపై చర్యలుతీసుకోలేదు. విపత్తు నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ హైడ్రా బాధ్యత. హైడ్రాను బూచిగా చూపించి ప్రజలను భయపెడితే భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుంది. చెరువులు, ప్రభుత్వ భూములను ఎవరూ కాపాడలేరు. జన్వాడ ఫామ్‌హౌస్ 111 జీవో పరిధిలో ఉంది. 111 జీవో హైడ్రా పరిధిలోకి రాదని రంగనాథ్ వివరించారు. చెరువులు, నాలాలు కాపాడడమే హైడ్రా లక్ష్యమని వెల్లడించారు. ఆర్టికల్ 21 ప్రకారం.. పరిశుభ్రమైన వాతావరణం రైట్ టూ లైఫ్ ఉద్దేశమన్నారు. హైడ్రా డిజాస్టర్ మేనేజ్మెంట్, ఎసెట్ ప్రొటెస్ట్ ఉద్దేశ్యం.. వాటి పరిరక్షణ మా బాధ్యత అని పేర్కొన్నారు. నదులు, చెరువులు, నాలాలు ప్రజల ఆస్తులేనన్నారు. సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆయన తెలిపారు. కొందరు బలవంతులు అక్రమ కట్టడాల వెనుక ఉన్నారన్నారు. అనధికార ఆస్తులను కూల్చివేశామన్న ఆయన.. ఇప్పటి వరకు 21, 22 ప్రాంతాల్లో కూల్చివేతలు చేశామన్నారు. కొంతమంది దుండిగల్, అమీన్‌పూర్ ప్రాంతంలో నకిలీ పర్మిషన్లు ఇచ్చారు. అలా పర్మిషన్లు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేశామని.. పంచాయతీ సెక్రటరీని సస్పెండ్ చేశామన్నారు. కొంతమంది ఆస్తులు కొనుగోలు చేసే ముందు సరైన విచారణ చేయకుండా కొనుగోలు చేస్తున్నారని.. పంచాయతీ పర్మిషన్లు క్యాన్సిల్ చేసిన తర్వాత కూడా కొందరు నిర్మాణాలు చేపట్టారన్నారు. తప్పులు చేసిన బిల్డర్లపై క్రిమినల్ కేసులు పెడుతున్నామన్నారు.సున్నం చెరువులో వెంకటేష్ అనే వ్యక్తి ఒంటిపై కిరోసిన్ పోసుకున్న వ్యక్తి ట్యాంకర్ల బిజినెస్ చేస్తాడని.. ఒకరోజు ఆదాయం లక్షకు పైనే ఉంటుందన్నారు. ఎఫ్టీఎల్‌లో ప్రజలు నివాసం ఉండే సముదాయాల జోలికి వెళ్లడం లేదన్నారు. కూల్చివేతలకు సంబంధించి సంబంధిత ఇంటి యజమానులకు సమాచారం ఇస్తున్నామన్నారు. బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకోవడం వెనుక వేరే కారణం ఉందన్నారు. హైడ్రా అంటే ఒక భరోసా? హైడ్రాను భూచి, రాక్షసిగా చూపించొద్దని రంగనాథ్ సూచించారు. దేశంలో ఎక్కడా హైడ్రా లాంటి వ్యవస్థ లేదన్నారు. హైడ్రాను భయంగా చూపొద్దు.. హైడ్రా అంటే బాధ్యత, భరోసా అని పేర్కొన్నారు. పర్మిషన్ ఉందని చెబుతోంది తప్పు.. ఒకవేళ పర్మిషన్ చూపినా అవన్నీ తప్పు.. వాటి సమయం ముగిసి ఎంతో కాలం అవుతుందన్నారు.

# మూసీ నిర్వాసితుల్ని అని విధాలుగా ఆదుకుంటాం

(మొదటి తరువాయి)

తరలించారు. గతంలో మూసీ సుందరీకరణకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య పలు సూచనలు చేశారు. ఇటీవల ఖైరతాబాద్‌లో 20 నిమిషాల్లో 9 సె.మీ కుపైగా వర్షపాతం నమోదైంది. చిన్న వర్షాలకే హైదరాబాద్ ముంపునకు గురవుతోంది. నగరంలో ప్రస్తుతం కోటి జనాభా ఉంది. మూసీ పరివాహక ప్రాంతం మురికికూపంలా మారింది.. దాన్ని మార్చాలి. మూసీకి వరదలు వస్తే ఇబ్బందులు పడేది ప్రజలే. కుచించుకుపోయిన మూసీని విస్తరించడమే మా లక్ష్యం. మూసీ సుందరీకరణ ద్వారా ఉద్యోగ అవకాశాలు వస్తాయి. మూసీ పరిధిలోని ఎమ్మెల్యేలను తీసుకొని క్షేత్ర పర్యటనకు వెళ్తాం. 2030 కల్లా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ 250 బిలియన్ డాలర్లకు చేరుతుంది. మూసీలోకి వచ్చే నీటిని శుద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. 2026 జూన్ లోపు మూసీ నదిలో మంచినీరు ప్రవహించాలని సీఎం ఆదేశించారు. నదిలోకి వచ్చే నీటిని శుద్ధి చేసేందుకు రూ.3,800 కోట్లు వ్యయం చేస్తున్నాం. మూసీ రివర్‌ఫ్రంట్ పక్కనే పార్కులు, పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తాం. 55 కి.మీ పొడవైన ఈస్ట్, వెస్ట్ కారిడార్లు నిర్మిస్తాం. దీంతో నగరంలో ట్రాఫిక్ తగ్గుతుంది. 3 నెలల క్రితం మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ అధికారులు 55 కి.మీ మేర డ్రోన్ సర్వే చేసి దాదాపు 10,600 ఇళ్లు, నిర్మాణాలు.. బఫర్ జోన్, రివర్‌బెడ్‌లో ఉన్నాయని గుర్తించారు. ఏదో ఒక రోజు వారిని ఖాళీ చేయించాల్సిందే. నిర్వాసితుల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశాం. డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు కేటాయిస్తాం. ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఒక్కో కుటుంబానికి రూ.25లక్షల నుంచి 30లక్షల విలువ చేసే ఇళ్లు ఇస్తున్నాం. నిర్వాసితుల్ని ఎవరినీ బలవంతంగా తరలించలేదు. వారితో సామరస్యంగా మాట్లాడే డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లకు తరలిస్తున్నాం. హైడ్రా అధికారులు చట్టానికి లోబడే పనిచేస్తున్నారు. మూసీ ఆధునికీకరణకు ప్రజలందరూ సహకరించాలని దాన కిషోర్ విజ్ఞప్తి చేశారు. అప్పట్లో మూసీకి భారీ వరదలు వచ్చాయని, గతంలో వరదలతో ప్రాణ నష్టం జరిగిందని తెలిపారు. గతంలోనూ నిర్వాసితులను తరలించారని గుర్తుచేశారు. మూసీ సుందరీకరణకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య సూచనలు చేశారని చెప్పారు. హైదరాబాద్ లో ప్రస్తుతం కోటి జనాభా ఉందని, హైదరాబాద్‌కు వరదల ముంపును తగ్గించేందుకే మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించినట్లు దానకిషోర్ స్పష్టం చేశారు. మూసీకి వరద పోటెత్తితే ఇబ్బంది పడేది స్థానికంగా ఉండే జనాలేనని చెప్పారు. ప్రముఖ కట్టడాలను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టామని, నగరంలో వచ్చే మురికినంతా క్లీన్ చేసే పక్రియ మొదలుపెట్టామని పేర్కొన్నారు. మూసీలో మంచినీరు ప్రవహిస్తే వ్యవసాయం మరింత పెరుగుతుందని, 2026 నాటికి మూసీలో మంచినీరు ప్రవహించేలా చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# పేదలకు న్యాయం దక్కేలా చూడండి

(మొదటి తరువాయి)

అన్నారు. స్వాతంత్య్ర పోరాటంలో గాంధీజీ న్యాయబద్ధంగా సత్యాగ్రహ దీక్ష చేసి ఆదర్శంగా నిలిచారని ముర్ము అన్నారు. నిబద్ధత, పారదర్శకంగా పనిచేస్తే న్యాయవాద వృత్తిలో ఎంతో ఎత్తుకు ఎదగొచ్చని తెలిపారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 21వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పీహెచ్‌డీ, ఎల్ఎల్ఎంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకాలు అందించారు. రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము, స్నాతకోత్సవ ప్రసంగంలో చట్టంలోని వివిధ రంగాలలో నల్సార్ కృషిని ప్రశంసించారు. ప్రధానం గా నల్సార్ జంతు సంరక్షణ చటాల గురించి చేస్తున్న కృషిని ప్రస్తావించారు. ఒరిస్సా ప్రభుత్వంలో తాము మత్స్యశాఖ, జంతు వనరుల అభివృద్ధి మంత్రిగా ఆమె గతంలో పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, జంతువుల రక్షణ, సంక్షేమం గురించి ప్రజలను చైతన్యం చేయడంలో ఈ జంతు సంరక్షణ చట్టాల అవగహన అత్యవసరం అని అన్నారు . భారతదేశంలోని ప్రాచీన భారత పరిపాలన, న్యాయ సంప్రదాయాలను గురించి మాట్లాడారు. కౌటిల్యుని అర్థశాస్త్రములో , ప్రాచీన భారత్ దేశంలో చట్టపరమైన పరిపాలనా వివరణ ఉన్నది అని తెలిపారు . దక్కన్ ప్రాంతంలో రచించబడిన అపస్తంభధర్మసూత్రాలను ఆమె ప్రస్తావించింది. దేశం ఉన్నత న్యాయ సంప్రదాయాన్ని పట్టభద్రులు గుర్తుఉంచుకోవాలని ఆమె ఉద్బోధించారు .మహాత్మా గాంధీ ,డా. బి.ఆర్ అంబేద్కర్ లనుప్రస్తావిస్తూ,కరుణ వృత్తి పర నైపుణ్యాల సమ్మేళనం ఆ మహా మానవులు అందించిన సూత్రమని అన్నారు . సున్నితత్వం న్యాయబద్ధతఅనే రెండు గుణాల కలయికగా ఆ మహా నాయకులు ఉండినారు అని ఆమె కొనియాడారు. విజయవంతమైన వృత్తి జీవితాన్ని పొందాలనుకునే న్యాయ నిపుణుల కోసం ఆ విలువలను పాటించాలి అని ఆమె చెప్పారు . మన రాజ్యాంగ విలువ లో కీలకమైన సామాజిక న్యాయం అనే భావనను లోతుగా అర్థం చేసుకోవాలని పట్టభద్రులకు ఆమె సూచించారు . నిజాయితీ, ధైర్యం విలువలకు కట్టుబడి సానుకూల సామాజిక మార్పులకు సారథులు గా నూతన స్నాతకులుఉండాలని ఆమె కోరారు. బంగారు పతకాల విజేతలలో బాలిక విద్యార్థులు పతకాలు బాలురు కంటే ఎక్కువ సంఖ్యలో ఉన్నారని అధ్యక్షుడు ముర్ము తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ రోజుల్లో అనేక ఉన్నత విద్యాసంస్థల్లో బాలికా విద్యార్థులు మంచి ప్రతిభను చూపుతున్నారు అనిఆమె అన్నారు. అనేక పరిమితులు ఉన్నప్పటికీ కుమార్తెలు తమ ఉన్నత ప్రదర్శన తో మనల్ని గర్వపడేలా చేస్తున్నారని ఆమె అన్నారు. ఇక్కడ ప్రతిభ చూపిన అమ్మాయిలు ఇతర మహిళలు, తక్కువ ప్రాధాన్యత కలిగిన బాలికలకు సహాయం,సాధికారత కల్పించాలని ఆమె ఉద్బోధించారు. నల్సార్ విశ్వవిద్యాలయం మహిళా న్యాయవాదులు,న్యాయ విద్యార్థులతో కూడిన దేశవ్యాప్త నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి చొరవ తీసుకోవాలని సలహా ఇచ్చారు. ఈ నెట్‌వర్క్ మహిళలపై అఘాయిత్యాలను అరికట్టడానికి, అలాంటి అఘాయిత్యాల కేసులను ఎదుర్కోవడానికి సంఘటిత ప్రయత్నాలు చేయడానికి ఎంతో పని చేయగలదు అన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తంచేశారు. నల్సార్ గ్రాడ్యుయేట్‌లు సామాజిక న్యాయం అభివృద్ధికి సమర్థవంతమైన సాధనంగా ఉండాలని ,మన జాతీయ లక్ష్యాలను సాకారం చేసుకునేందుకు విలువైన సహకారం అందించాలని కోరుతూ ఆమె తన ప్రసంగాన్ని ముగించారు. నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా వైస్ ఛాన్సలర్ ప్రొ.కృష్ణదేవరావు తన సంక్షిప్త స్వాగత ప్రసంగంలో వికలగుల హక్కుల చట్టాలు , బాలల హక్కులు, ఖైదీల హక్కులు సంస్కరణల రంగాలలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో నల్సార్స్ సాధించిన విజయాలను గురించి పేర్కొన్నారు.

## దుమారం రేపుతున్న జగన్ వ్యాఖ్యలు

(మొదటి తరువాయి)

ఈజ్ దిస్. వాట్ కైండ్ ఆఫ్ సెక్యులర్ కంట్రీ వుయ్ ఆర్ లివింగ్ ఇన్. ఇదెక్కడి హిందూత్వం, ఇదెక్కడి హిందూయిజం.' అంటూ ప్రెస్ మీట్ లో జగన్ చేసిన కొన్ని వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. ఈ వ్యాఖ్యలను హైలైట్ చేస్తూ టీడీపీ నేతలు కౌంటర్లిస్తున్నారు. మంత్రి నారా లోకేష్ ఇదెక్కడి వితండవాదం అని ట్వీట్ వేశారు. హిందూ మతాన్ని తప్పుబట్టడం అహంకారం అని చెప్పారు. పరమత సహనం, మత సామరస్యం పట్టని జగన్ ది మూర్ఖత్వం అని లోకేష్ విమర్శించారు 'దేశాన్ని తక్కువచేసి కించపరచే ఇదెక్కడి ధిక్కారం..?' అంటూ ట్విట్టర్ ద్వారా ప్రశ్నించారు. జగన్ వ్యాఖ్యలను మరో మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రంగా ఖండించారు. దేశ సంప్రదాయాలు పాటించకపోగా, ఆ సంప్రదాయాలను బహిరంగంగా కించపరుస్తున్న జగన్ ను వెంటనే దేశం నుంచి బహిష్కరించాలన్నారు. ఎలాంటి దేశంలో బతుకుతు న్నామో.. అంటూ జగన్ చేసిన వ్యాఖ్యల్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఏ మతానికైనా కొన్ని సిద్ధాంతాలుంటాయని, వాటిని గౌరవించేవారే మంచి పౌరులు అవుతారన్నారు. మత విశ్వాసాలు, దేశ సంప్రదాయాలను కించపరుస్తూ, జగన్ రాజకీయ లబ్ధి పొందాలనుకోవటం బాధాకరం అని గొట్టిపాటి అన్నారు. ప్రజాస్వామ్యం కల్పించిన అవకాశాలతో అత్యున్నత పదవులు పొంది, వాటిని అడ్డం పెట్టుకుని దేశ సంపదను జగన్ కొల్లగొట్టారని విమర్శించారు.

# జర్నలిస్టుల నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజా స్వేచ్ఛ /వరంగల్ జిల్లా ప్రతినిధి:
పర్వతగిరి మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి దేవాలయం ఆవరణలో కొల్లూరి నాగరాజు అధ్యక్షతన జర్నలిస్టుల సమావేశం నిర్వహించ నైనది. ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చించి తీర్మానం చేసుకోనైనది. అలాగే నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోనైనది. గౌరవ అధ్యక్షులుగా కొల్లూరి నాగరాజు, అధ్యక్షులుగా ముదరకోళ నాగరాజు, ఉపాధ్యక్షులుగా ఎండి అజిమ్,కర్మిల్లా దుర్గారావు, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సంతోష్ కుమార్,సహా కార్యదర్శి మునిగే శ్రీకాంత్, కోశాధికారి నాగుల రాజు, ముఖ్య సలహాదారులు చిదురాల వేణుగోపాల్, ఇస్లావత్ దేవేందర్,ఈసీ సభ్యులు గడ్డం కరుణాకర్, భూక్య ప్రవీణ్ లతోపాటు శనిగరం రంజిత్,గణపురం అశోక్,ఎండి రఫీక్,రఘు, చిన్నపాక శ్రీకాంత్,భాస్కర్ల చందు,అనుమాన్ల దేవేందర్, పోత్రాజు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతంగా ఖమ్మం ఖిల్లా అభివృద్ధి

-పర్యాటక శాఖ అభివృద్ధి కార్పొరేషన్ ఎం.డి. ప్రకాశ్ రెడ్డి




ప్రజా స్వేచ్ఛ ౧/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
ఖిల్లా పైకి వెళ్లేందుకు ఏర్పాటు చేయనున్న రోప్ వే జాఫర్ బావితో ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని పర్యాటక శాఖ అభివృద్ధి కార్పొరేషన్ ఎం.డి. ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రతిపాదన స్థలాన్ని, జాఫర్ బావిని పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఎం.డి. ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖిల్లా పైకి వెళ్లి సందర్శించే విధంగా రోప్ వే ఏర్పాటుకు అనువుగా ఉండే ప్రాంతంపై చర్చించారు. ఎక్విప్మెంట్,ఖమ్మం ఖిల్లా కు రావడానికి రోడ్డు అనుకూలత, పార్కింగ్, టాయిలెట్స్ ఏర్పాటుపై స్థలం లభ్యత పై ఎం.డి. చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇళ్లపై నుండి వెళ్లే విధంగా కాకుండా ఓపెన్ ప్లేస్ నుండి రోప్ వే ఏర్పాటుకు పరిశీలిస్తున్నామని తెలిపారు. అంతకుముందు జాఫర్ బావిని, బావి వైపు జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ 117వ జయంతి




ప్రజా స్వేచ్ఛ /మిర్యాలగూడ ప్రతినిధి
అఖిలభారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (ఏఐఎఫ్‌డీవై), అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డిఎస్) నల్లగొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ మండలం యాద్గర్ పల్లిలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి జ్ఞాపకార్థం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీవై జిల్లా అధ్యక్షులు వస్కుల కిరణ్, ఏఐఎఫ్‌డిఎస్ అధ్యక్ష కార్యదర్శి పోతుగంటి కాశి, వస్కుల భరత్ మాట్లాడుతూ, దేశం కోసం 23 ఏళ్ల వయస్సులోనే ప్రాణత్యాగం చేసిన షహీద్ భగత్ సింగ్ యొక్క అపూర్వ పోరాట స్ఫూర్తిని కొనియాడారు. జైలు నుండి సైతం తన అభిప్రాయాలను, సందేశాలను ఉత్తరాల రూపంలో ప్రజలకు పంపిన భగత్ సింగ్ క్షుణ్ణంగా అధ్యయనం చేసేవారని, రాజకీయంగా, తాత్వికంగా మారి, గతి తర్కిక భౌతిక వాదిగా రూపాంతరం చెందారని తెలిపారు. భగత్ సింగ్ చివరి దశలో తన నాస్తిక భావనను వివరించే “నేనెందుకు నాస్తికుడు” పుస్తకాన్ని రాసినట్టుగా, సమాజ పరిణామం గురించి శాస్త్రంగా చెప్పినట్టు వస్కుల కిరణ్ తెలిపారు. ఈ సభలో ఏఐఎఫ్‌డీవై, ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా నాయకులు అనుక్ మహేష్, ప్రశాంత్, హరీష్, మురళి, వినయ్, ప్రేమ్ కుమార్, సందీప్, ఇమ్మానియల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు భగత్‌సింగ్ 117వ జయంతి





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ
షహీద్ భగత్‌సింగ్‌పై వచ్చిన రచనలు, సినిమాలు చాలావరకు ఆ త్యాగశీలి రాజకీయ సిద్ధాంతాలను పట్టించు కోవు. ఆయన కమ్యూనిస్టు అన్న వాస్తవాన్ని దాచేస్తాయి. దేశానికి స్వాతంత్ర్యం వస్తే చాలని భగత్‌సింగ్ భావించలేదు. తెల్లదొరలు పోయి నల్ల దొరలు గద్దెలెక్కితే ప్రయోజనం ఏమిటి? అని ఆయన ప్రశ్నించారు. రష్యాలో మాదిరిగా భారతదేశంలో కూడా సోషలిస్టు రాజ్యం, సమ సమాజం ఏర్పడాలని భావించారు. జైలుకు వెళ్లడానికి ముందు, జైల్లో ఉరిశిక్ష కోసం ఎదురు చూస్తూ ఆయన విస్తృతంగా మార్క్సిస్టు సాహిత్యాన్ని అధ్యయనం చేశారు. మారుపేర్లతో పత్రికలకు రహస్యంగా వ్యాసాలు రాసి పంపారు. మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, ట్రాట్స్కీల రచనలే కాదు. అనార్కిస్టుల, నిహిలిస్టుల రచనలను, యూరోపులోని ఉద్యమాలను అధ్యయనం చేశారు. రవీంద్ర నాథ్ టాగోర్, మాక్సింగోర్కీ, లియో టాల్‌స్టాయి, బెట్రాండ్ రసెల్, థామస్ పెయిన్, బుఖారిన్ వంటి ప్రపంచస్థాయి చింతానాపరుల రచనల నుండి కూడా ఆయన ముఖ్యమైన అంశాలను తన జైలు నోటుబుక్‌లో రాసుకున్నారు. మిర్జా గాలిబ్ నుండి మొదలెట్టి విలయం వర్డ్స్ వర్త్ వరకు అంతర్జాతీయ స్థాయి కవుల కవిత్వాన్ని చదివి తన ముఖ్యమైన అంశాలను జైలునోటు బుక్‌లో రాసుకొన్నారు. తన వ్యాసాల్లో ఆయన మతతత్వ ప్రమాదం గురించి దూరదృష్టితో ఖచ్చితమైన హెచ్చరిక చేశారు. మతవాదుల పట్ల ఉదాసీనత ప్రమాదకరమని బోధించారు. ఆ రోజు ఆ వాదన చేస్తున్న వారి వెనక యువకులు లేరు కదా అన్న ధీమాతో ఉండరాదని చెప్పారు. తనకు గురుతుల్యుడు, పితృసమానులైన లాలా లజపత్ రారు హిందూ మహాసభకు అనుకూలంగా మారినప్పుడు ఆయన ఘాటుగా విమర్శించారు. భగత్‌సింగ్ కార్యకలాపాల పై లాలా కూడా విరుచుకుపడ్డారు. ‘నన్ను లెనిన్‌లా మార్చడానికి భగత్‌సింగ్ ప్రయత్నిస్తున్నాడని, అతను రష్యన్ ఏజెంట్ అని’ నిందించారు. అయినప్పటికీ లాలాను బ్రిటిష్ పోలీసులు తీవ్రంగా కొట్టి ఆయన మృతికి కారకులైనవాడిని భగత్‌సింగ్ సహించలేదు. బ్రిటిష్ పోలీస్ అధికారిని కాల్చిచంపారు. మూఢనమ్మకాలను ఆయన తీవ్రంగా ఖండించారు. మతం దోపిడీ దారుల చేతుల్లోని ఒక సాధనమన్నారు. మతం వల్ల ఆకలిమంట ఆగిపోదు అంటూ హూరెస్ ఫ్రీలీ చెప్పిన మాటలను భగత్‌సింగ్ తన జైలు నోటుబుక్‌లో రాసుకున్నాడు. స్వాతంత్ర్య పోరాటం కోసం తన జీవితాన్ని అర్పించిన మరో యోధుడు చంద్రశేఖర్ ఆజాద్. ఆయన 1924లో హిందుస్తాన్ రిపబ్లిక్ అసోషియేషన్‌ను స్థాపించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి దేశం కోసం ప్రాణాలివ్వడానికి, తీసుకోవడానికి సిద్ధపడిన యువకులను సమీకరించారు. ఆ రోజుల్లో లాహెూర్ కళాశాలలో ఒక అధ్యాపకుడు ఉండేవాడు. ఆయనే భగత్‌సింగ్‌కు మార్క్సిస్టు సాహిత్యాన్ని పరిచయం చేశారు. ఆ తర్వాత భగత్‌సింగ్‌ను ఆజాద్ దగ్గరికి పంపారు. ఆజాద్ ఆదేశాలపై భగత్‌సింగ్ కొన్ని ప్రత్యక్ష చర్యల్లో పాల్గొన్నారు. ఆజాద్‌ను ఇతర కామ్రేడ్స్‌ను ఒప్పించి 1928లో హిందుస్తాన్ రిపబ్లిక్ అసోషియేషన్ పేరును హిందుస్తాన్ సోష లిస్టు రిపబ్లిక్ అసోసియేషన్ (హెచ్‌ఆర్‌ఎస్‌ఏ)గా మార్చారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో సోషలిస్టు సమాజ స్థాపన అసోషియేషన్ లక్ష్యంగా ప్రకటించారు. అంటరానితనంపై కూడా ఘాటైన వ్యాసాలు రాశారు. మదన్ మోహన్ మాలవ్య లాలాలజపతి రారు అలాగే కొందరు నాయకులు మొల్లాలు దళితులతో పూలదండలు వేసుకోవాల్సి వస్తే ఇంటికెళ్లాక వేసుకొన్న బట్టలు విప్పకుండానే బిందెలతో నెత్తిమీద నీళ్లు గుమ్మరించుకోకుండా ఇంట్లోకి వెళ్లరని విమర్శించారు. ”మన వంటి దేశం మరెక్కడా లేదు. ఇక్కడ ఆరు కోట్ల మంది (ఆనాటి జనాభా లెక్కల ప్రకారం) ప్రజలు అంటరానివారట. వారిని ముట్టుకుంటే చాలు పైకులాలవారు మైలబడి పోతారాట. వారు గుడుల్లోకి వస్తే దేవుళ్లకు కోపం వస్తుందట. మనది ఆధ్యాత్మిక దేశమని గొప్పగా చెప్పుకుంటాం. కాని మనుషులంతా ఒక్కటే అని చెప్పలేం. విదేశాల్లో భారతీయుల పట్ల వివక్ష చూపుతారని బాధపడ్తుంటాం. కాని మన దేశంలో మాత్రం పౌరులందరికీ సమాన హక్కులివ్వం. అలాంటప్పుడు విదేశాల్లో మనల్ని తక్కువ చేసి చూస్తున్నారని ఎలా ఫిర్యాదు చేయగలం? అని ప్రశ్నించారు ఆయన నాస్తికుడు కూడా. నాస్తికత్వంపై కూడా వ్యాసాలు రాశారు. విస్తృత అధ్యయనం, పరిశీలన ఆయనను నాస్తికుడిగా, కమ్యూనిస్టుగా భారతీయ సామాజిక వ్యవస్థపై పోరాడే యోధుడిగా మార్చాయి. పది హేడేండ్ల వయస్సు నుండే ఆయన వ్యాసాలు రాయడం మొదలుపెట్టారు. జైల్లో ఉరికంబానికి ఎక్కాల్సిన రోజు చేరువవుతున్నా ఆ విషయం లెక్కచేయకుండా చివరిక్షణం వరకు అధ్యయనం, రచన కొనసాగించారు. ఉరికంబం దగ్గరికి తీసుకెళ్లడానికి పోలీసు వచ్చినప్పుడు ఆయన లెనిన్ రచన స్టేట్ అండ్ రెవల్యూషన్ చదువుతున్నారు. టెర్రరిజాన్ని ఆయన సమర్థించలేదు. ”విప్లవం అంటే బాంబులు, తుపాకుల సంస్కృతి కాదు. విప్లవం అంటే మా అర్థం పరిస్థితుల్లో మార్పు తేవడం. అది ఒక న్యాయమైన ప్రణాళికపై ఆధారపడి జరగాలి” అంటూ భగత్‌సింగ్ వివరించారు. తన ప్రారంభదినాల్లో హింసపట్ల, టెర్రరిజం పట్ల విశ్వాసం ఉన్నా అధ్యయనం పరిశీలనల వల్ల శాస్త్రీయ అలోచన వైపు వచ్చారు. ”బహుశా విప్లవకారునిగా జీవి తం ప్రారంభించిన తొలిరోజులను మినహాయిస్తే ఎన్నడూ నేను టెర్రరి స్టును కాను. టెర్రరిస్టు చర్యల వల్ల మనం ఏది సాధించలేమని నాకు దృఢమైన నమ్మకం ఏర్పడింది’ అని పేర్కొన్నారు. యువతను, కార్మికు లను రైతులను పెద్ద ఎత్తున సమీకరించి పోరాడటం ఎంత ముఖ్యమో అర్థం చేసుకొన్నారు. కార్మికులను స్వాతంత్ర్యోద్యమంలోకి సమీకరిం చరాదన్న గాంధీజీ ఆలోచనను భగత్‌సింగ్ తూర్పార బట్టారు. విశ్వమానవ సౌభ్రాతృత్వం ఏర్పడాలని కోరుకుంటూ 1924లోనే ఆయన ఒక ప్రామాణిక వ్యాసం ప్రచురించారు. అప్పటికి ఆయన వయస్సు 17ఏళ్లు మాత్రమే. ఆ వ్యాసంలో మానవులందరూ ఒకటే. మనుషుల్లో పరాయివాడు అనే మాట ఉండని సమాజం కావాలన్నాడు. ఆ భావనలోనే భగత్‌సింగ్ గొప్పతనమేమిటో తెలుస్తుంది. ఇరుగు పొరుగును కూడా పరాయివారిగా చూపెట్టే పనిలో నిమగమై ఉన్న నేటి రాజకీయ వాదులు భగత్ ఆశయాలకు పూర్తిగా వ్యతిరేకులు నలుపు – తెలుపు, నాగరికులు– అనాగరికులు, పాలకులు – పాలితులు, ధనిక – పేద, సవర్ణుడు –అంటరాని వాడు వంటి పదాలు ఉనికిలో ఉండరాదన్నారు భగత్‌సింగ్. ”సమానత్వం సమానవాటా కోసం మనం ఆందోళన చేయాలి. అలాంటి ప్రపంచ ఏర్పాటును వ్యతిరేకించే వారిని శిక్షించాలి.” అని ఘంటాపథంగా చెప్పారు. లాహెూర్‌లో 1926లో నౌజవాన్ భారత సభ స్థాపన ద్వారా భగత్‌సింగ్ తన ఆలోచనలకు నిర్మాణ రూపం ఇచ్చారు. రహస్య విప్లవకారులకు ఆనాడు అదొక బహిరంగ వేదిక. సంకుచిత మతరాజకీయాల ప్రభావం సభ పై పడకుండా ఆయన జాగ్రత్త పడ్డాడు. 1925లో ఆర్‌ఎస్‌ఎస్ ఏర్పడింది. ముస్లిం మతతత్వం కూడా ఆ సమయంలో విస్తరిస్తోంది. బ్రిటిష్ ఎత్తుగడల వల్ల ఆనాడు ప్రజల్లో మత ప్రాతిపదికన లోతైన చీలిక ఏర్పడుతోంది. ఆర్‌ఎస్‌ఎస్, ముస్లిం సంస్థల ధోరణి ఆ పరిస్థితికి అనుకూలంగా ఉండింది. ఆ నేపథ్యంలో నౌజవాన్ భారత్ సభ ప్రణాళికలో భగత్ సింగ్ ‘మతపర మూఢాచారాలు, మతోన్మాదం మనకు అడ్డ గోడలుగా నిరూపణ అయ్యాయి. కనుక మనం ఆ మత భావనలను వదిలిపెట్టాలి. స్వేచ్ఛాయుత ఆలోచనలకు అడ్డుపడేదల్లా నశించాల్సిందే’ అని పేర్కొన్నారు. ఆనాటి పత్రికల పాత్రను కూడా భగత్‌సింగ్ దుయ్యబట్టారు. జర్నలిస్టులు ఆ కర్తవ్యాలను ఎలా ఉల్లంఘిస్తున్నారో ఎత్తి చూపారు. ”పత్రికల నిజమైన కర్తవ్యం ప్రజలను చైతన్య పరచడం వారి ఆలోచనలను పరిశుభ్రం చేయడం. ప్రజలను, దేశాన్నీ సంకుచిత వాదనల నుండి పత్రికలు కాపాడాలి. ఉమ్మడి జాతీయతను సృష్టించాలి. కాని దానికి బదులు అవి అజ్ఞానంతో ఒంటెత్తువాదాన్ని, దురభిమానాలను బోధించడమే తమ కర్తవ్యం అన్నట్లు వ్యవహరిస్తున్నాయి. ప్రజల మెదళ్లను మతతత్వంతో నింపుతూ అవి మన సమ్మిళిత సంస్కృతిని, ఉమ్మడి వారసత్వాన్ని విధ్వంసం చేస్తున్నాయి” అని మండిపడ్డారు. బ్రిటిష్ ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రజావ్యతిరేక బిల్లులను ప్రవేశపెట్టే రోజును ఎంచుకొని 1929 ఏప్రిల్ 8న పార్లమెంట్లోకి భగత్‌సింగ్ పొగ బాంబులు విసిరారు. ఆ రోజును ఎంచుకోవడంలోనూ హెచ్‌ఆర్‌ఎస్‌ఏ సైద్ధాంతిక నిబద్ధత మనకు కనిపిస్తుంది. వలస ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగుతున్న పోరాటాలను అణచడానికే బ్రిటిష్ ప్రభుత్వం వాణిజ్య వివాదాల బిల్లును, ప్రజా భద్రత పేర మరి కొన్ని బిల్లులను తీసుకొచ్చింది. వాటిని ప్రవేశ పెడుతుండగా భటుకేశ్వర్ దత్‌తో కలిసి భగత్‌సింగ్ పార్లమెంట్‌లోకి పొగబాంబులు విసిరారు. ఆ చర్య పై భగత్ సింగ్ ఇలా చెప్పారు. ”బ్రిటిష్ సామ్రాజ్యవాదంలో న్యాయానికి చోటు లేదు. బానిసలకు ఊపిరి తీసు కొనే స్వేచ్ఛను కూడా వారివ్వరు. ప్రజలను అణిచేయాలని, దోచుకోవాలని, హతమార్చాలని చూస్తుంటారు. అంతకంతకు అణిచివేత చట్టాలను తెస్తారు. ప్రజల అసమ్మతి గళాలను విన్పించనివ్వరు. ఈ స్థితిలో త్యాగం మాత్రమే మనల్ని ఈ అణచివేత నుండి రక్షించగలదు. మనం మన అసెంబ్లీలోని భారతీయ, విదేశీ సభ్యుల కళ్లు తెరిపిద్దాం.” అని అన్నారు. ’వేళ్లమీద లెక్కబెట్టగల కొందరు దోపిడీదార్లు తమ స్వార్థం కోసం ఇక్కడి ప్రజలను దోచుకుంటున్నారు. ఆ దోపిడీ ముగిసే దాకా భారత దేశంలో పోరాటం దీర్ఘకాలం సాగాలి. వారు బ్రిటిష్ పెట్టుబడిదారులా? లేక భారతీయులు కూడా వారితో షరీకై ఉన్నారా? లేక దోపిడీ దార్లంతా భారతీయులేనా? అన్న ప్రశ్నలతో మనకు సంబంధం లేదు. దోపిడీ ఎక్కడున్నా పోరాడాల్సిందే అంటూ ఆనాటి భారతీయ పెట్టుబడిదార్ల దోపిడీకి వ్యతిరేకంగా కూడా పోరాడాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. భగత్‌సింగ్ 1907 సెప్టెంబర్ 28న నేడు పాక్తిస్తాన్‌లో ఉన్న లాహెూర్ సమీపంలోని ఒక గ్రామంలో జన్మించారు. 1930 మార్చి 23న భగత్‌సింగ్‌ను ఆయన సహచరులు సుఖదేవ్, రాజ్‌గురులతో పాటు బ్రిటిష్ వలస ప్రభుత్వం ఉరితీసి హత్య చేసింది. ఆయనను ఉరితీశారని తెలిసిన వెంటనే ఆ సేతు హిమాచలం అట్టుడికి పోయింది, ఎర్రబడింది. లాహెూర్‌కు ఎంతో దూరంలో ఉన్న మద్రాసులోనూ ప్రజలు కోపావేశాలతో తమంతట తాముగా ఇళ్ల నుండి బయటకు వచ్చి నిరసన ప్రదర్శనలు చేశారు. ఆ విప్లవకారుడు ఇరవైయేండ్లే బతికినా తన రచనలతో, తన ఆచరణతో త్యాగంతో ఎంతో వారసత్వ సంపదను భావితరాలకు వదలి వెళ్లారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులు, దసరా ఉత్సవాల కోసం డీఎస్పీ రాజశేఖర్ రాజు, బత్తుల లక్ష్మారెడ్డికి ఆహ్వానం





ప్రజా స్వేచ్ఛ /మిర్యాలగూడ ప్రతినిధి

విశ్వహిందూ పరిషత్ మరియు హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులు మరియు దసరా ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక ఆహ్వానం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రేపాల పురుషోత్తం రెడ్డి ఇతర ముఖ్యులతో కలిసి గౌరవ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ని మరియు డీఎస్పీ రాజశేఖర్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "హిందూ సాంస్కృతిక ఉత్సవాలు మన సంప్రదాయాలకు ప్రతీక. విశ్వహిందూ పరిషత్ వారు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి," అని అన్నారు. డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ, "సామాజిక సమైక్యతకు పునాది ఈ ఉత్సవాలు. హిందూ ఉత్సవ సమితి వంటి సంస్థలు ప్రజల మధ్య సాంస్కృతిక విలువలను చాటి చెప్పడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి, అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ హిందూ సమితుల ప్రతినిధులు, యథావిధిగా ప్రజలు పాల్గొని ఉత్సాహపడ్డారు. ఉత్సవాల ప్రారంభానికి ముఖ్య అతిథులు సిద్ధంగా ఉండటంతో హిందూ సమాజంలో ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరుస్తోంది.

# హైడ్రా కమిషనర్ కు హైకోర్టు సీరియస్ వార్నింగ్!

ప్రజా స్వేచ్ఛ

తెలంగాణలో ముఖ్యంగా చెరువులు, బఫర్ జోన్స్, ఎఫ్టీఎల్ పరిధిలో ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టినవారి గుండెల్లో రైళ్లు పరుగుడెతున్నాయి. ఎందుకంటే ఆ నిర్మాణాల ను హైడ్రా కూల్చివేస్తోంది. ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారిని కూడా వదలడం లేదు. ఆ నిర్మాణాలన్నీ నేలమట్టం చేసి నోటీసులు జారీ చేస్తోంది. అయితే హైడ్రా కాన్సెప్ట్ సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనికోసం ప్రత్యేక పోలీసు లు కూడా కేటాయించారని తెలుస్తోంది. హైడ్రాకు ప్రత్యే క అధికారులు, సిబ్బందిని కూడా కేటాయించారు. సినీనటుడు నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేసిన తర్వాత హైడ్రా ఊపు మరింత పెరిగింది. ఇప్పుడు మూసీ పరివాహక ప్రాంతం పై ప్రతాపం చూపుతోంది. శని, ఆదివారాల్లో హైడ్రా చేస్తున్న రచ్చ మూములు గా లేదనే చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో హైడ్రాను కొందరు స్వాగతిస్తుంటే మరికొంతమంది మాత్రం తిట్టిపోస్తున్నారు. కేవలం పేదల మీద హైడ్రా జూలం చూపిస్తుందంటూ



ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు డబ్బున్న వాళ్లకు నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారని..కేవలం పేదలను టార్గెట్ చేసి వారిని ఇబ్బంది పెడుతున్నారంటూ కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఎంతో కష్టపడి పైసా పైసా పోగు చేసిన కట్టుకున్న ఇళ్లను కళ్ల ముందే కూల్చివేస్తామంటే ఎలా ఊరుకుంటామంటూ గగ్గోలు పెడుతున్నారు. ఈ నేపథ్యంలోనే హైదరా బాద్ లో ప్రస్తుతం హైడ్రా అక్రమ నిర్మాణాల కూల్చి వేతలు కొనసాగుతున్నా యి. అయితే అమీన్ పూర్ లో ఈమధ్య ఓ భవనాన్ని హైడ్రా అధికారులు కూల్చి వేశారు. అయితే అది కోర్టు పరిధిలో కేసు పెండింగ్ లోనే ఉంది. బాధితులు కూడా ఇదే విషయాన్ని హైడ్రాకు చెప్పారని సమాచారం. కానీ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా ఆ భవనాన్ని నెలమట్టం చేయడం బాధితుడు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు హైడ్రా రంగానాథ్ పై ఫైర్ అయ్యింది. కోర్టులో పెండింగ్ లో ఉన్న భవనాన్ని ఎలా కూల్చివే స్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై వెంటనే వచ్చే సోమవారం నాడు వ్యక్తిగతం లేదా వర్చువల్ గా కోర్టు ఎదుట హాజరవ్వా లని నోటీసులు జారీ చేసింది. మరోవైపు తెలంగాణలో మూసీ నది, చైతన్యపురి పలు ప్రాంతాల్లో కూడా హైడ్రా కూల్చివేతలు చేస్తామంటూ మార్కులు పెట్టారు అధికారులు. ఇప్పుడు తమ ఇండ్లన కూలగొడితే ఎక్కడికి వెళ్లాలంటూ కన్నీళ్లు పెట్టు కుంటున్నారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## పట్టా పగలే యదేచ్ఛగా ఇసుక
# అక్రమ రవాణా చోద్యం చూస్తున్న అధికారులు


-లోకల్ కాంట్రాక్టర్లకు ఓ న్యాయం నాన్ లోకల్ కాంట్రాక్టర్లకు ఓ న్యాయమా

-ప్రజల అవసరాలకు ఇవ్వని ఇసుక ను సిసి రోడ్ల నిర్మాణ కాంట్రాక్టర్లకు ఎలా ఇస్తున్నారని ప్రశ్నిస్తున్న ప్రజలు

-సీసీ రోడ్లకైతే ఇసుక అనుమతులు వద్దా!

-మోత్కుర్ పట్టణ ప్రజలకు మాత్రం అనుమతుల ఇది ఎక్కడి న్యాయం అంటున్న ప్రజలు

-పట్ట పగలు అధికారుల ఉండగా ట్రాక్టర్లతో ఇసుక రవాణా





ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ:

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాజన్నగూడెంలో సీసీ రోడ్లకు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా గత మూడు రోజుల నుండి రాత్రిపూట ఎండ్లబండ్లతో దోబి ఘాట్ వద్ద డంప్ చేసి ప్రతి రోజు ఉదయం ట్రాక్టర్లతో ఇసుకను తరిలిస్తున్నారు. ఇసుకను రవాణ చేస్తుంది లోకల్ కాంట్రాక్టర్లు కావడంతో ఇలా యథేచ్ఛగా పర్మిషన్లు లేకుండా తరిలించడం జరిగుతుంది. మున్సిపాలిటీలో డ్రైనేజీ,రోడ్లు పనులు జరుగుతున్నాయి వీటికి మాత్రం ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకుని మూసి వాగు నుండి ఇసుక రవాణ చేసి పనులు చేస్తున్నారు.ఎమ్మార్వో రాంప్రసాద్ వివరణ: మోత్కుర్ బిక్కురు వాగు హైకోర్టులో పిటిషన్ ఉన్న కారణంగా నేను ఎవరికి ఏలాంటి పర్మిషన్ ఇవ్వలేదు ఎవరైనా అలాగే ఇసుక అక్రమ రవాణా చేస్తే పోలీసులకు ఇన్ఫర్మేషన్ ఇవ్వండి తెలిపారు.మోత్కుర్ ఎస్ ఐ నాగరాజు వివరణ : మోత్కుర్ బిక్కురు వాగు నుండి ఇసుక దోబీ ఘాట్ వద్దకు ఎడ్లబండ్లతో తోలుకోస్తూ అక్కడ డంప్ చేస్తున్నారని సమాచారం వచ్చిందని వెంటనే మోత్కూర్ మేనేజర్( మున్సిపల్ కమిషనర్)ను అడగా వారు మాకు లెటర్ పంపుతాము అని చెప్పారు.కానీ ఇప్పటి వరకు ఏలాంటి లెటర్ మాకు ఇవ్వలేదు అని తెలిపారు.

## విద్యార్థి దశ నుండే ఉద్యమాల
# బాట బట్టిన శ్రీనివాస్ గౌడ్



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రానికి చెందిన మారగోని శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో విద్యార్థి ఉద్యమ జేఏసీలో కీలకపాత్ర పోషించి జైలు జీవితం గడిపిన చరిత్ర కలదు శ్రీనివాస్ గౌడ్ ఉద్యమకాల ఫోరంలో గత మూడు సంవత్సరాల నుండి మండల అధ్యక్ష బాధ్యతలు చేపట్టి మండలంలో ఉద్యమకారులు ఏకం చేసిన చరిత్ర కలదు శనివారం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్.చేతుల మీదుగా శనివారం ఘనంగా సన్మానించి అతనికి గుర్తింపుగా ప్రశంస పత్రం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తాను ఉద్యమకారుల సమస్యలపై ఫోరం ఏ బాధ్యత అప్పజెప్పిన నా వంతుగా పనిచేశానని ప్రశంస పత్రం సన్మానం చేయడం పట్ల ఆయన రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## విజయభారతి గారి మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం



ప్రజా స్వేచ్ఛ

ప్రముఖ రచయిత్రి, దివంగత పౌర హక్కుల నేత బొజ్జా తారకం గారి సతీమణి బి. విజయభారతి గారి మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు తీవ్ర సంతాపం తెలిపారు. ప్రముఖ రచయిత దివంగత బోయి భీమన్న గారి కుమార్తె, ఐఏఎస్ అధికారి రాహుల్ బొజ్జా గారి మాతృమూర్తి అయిన విజయభారతి గారు తెలుగు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా సేవలు అందించడంతో పాటు ప్రాచీన సాహిత్య కోశం, ఆధునిక సాహిత్య కోశం వెలువరించారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు గుర్తుచేశారు. సాహితీ రంగానికి విజయభారతి గారు చేసిన సేవలు అపారమైనవని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి గారు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## ఎన్నికల్లో మ్యానిఫెస్టోలో ప్రకటించినట్టు గా ఉద్యమకారులను ఆదుకోవాలి

### -వేం నరేందర్ రెడ్డిని కలిసిన ఉద్యమకారులు



ప్రజా స్వేచ్ఛ / ప్రతినిధి, కేసముద్రం :

తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఉద్యమకారులకు మండల కేంద్రంలో 250 గజాల నివాసస్థలం ,గౌరవ వేతనం,స్వాతంత్ర్య సమరయోధులు గా గుర్తించడం,అమరులైన ఉద్యమకారుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం మరియు పరిహారం,అర్హులైన ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగం తదితర హామీల అమలుకోసమై సిఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో సెక్రెటేరియట్ లో కలిసి మెమొరాండం సమర్పించడం జరిగింది.అందుకు గాను వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి,మీ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో మహబూబాద్ నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేసిన ఉద్యమకారుడు,కళాకారుడు తరాల సంపత్ ని సన్మానించారు.వేం నరేందర్ రెడ్డి స్పందనతో ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు చాగంటి కిషన్,గౌరవ అధ్యక్షులు మాంకల కట్టమల్లు,ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్,కోశాధికారి దామరకొండ ప్రవీణ్ కుమార్,గుగులోత్ దస్రు నాయక్,కన్నె యాకయ్య,జాటోత్ హరీష్ నాయక్, గంధసిరి సోమన్న, దార్ల రామ్మూర్తి,దండు శ్రీను, బండారు గోపి,పింగిళి శ్రీనివాస్,మహ్మద్ అంకూస్,జనిగెల పరమేశ్వర్, బాల్ మోహన్,నాయిని స్వామి,ఏల్పుగొండ మధుకర్,అమరాజు శ్రీనివాస్,ఒర్రె యాకన్న,సోమారపు వెంకటయ్య,వేం నరసింహ రెడ్డి,గుగులోత్ నరేష్,మాలోత్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు...



ప్రజా స్వేచ్ఛ /మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ హౌసింగ్ బోర్డులోని నేతాజీ హై స్కూల్ లో శనివారం భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ జేఏసీ కో-కన్వీనర్ దాసరాజు జయరాజు మరియు మరో కో-కన్వీనర్ చేగొండి మురళి యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదంతో అమరుడైన భగత్ సింగ్ వంటి స్వాతంత్ర సమరయోధుల జీవన గాథలను చదివి స్ఫూర్తి పొందాలి" అని విద్యార్థులకు తెలిపారు.చేగొండి మురళి యాదవ్ మాట్లాడుతూ, "భగత్ సింగ్ ఒక విశిష్ట వ్యక్తి, యౌవన దశలోనే దేశసేవకు అంకితమై, బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురు నిలిచి తన ప్రాణాలను అర్పించారు. ఆయన త్యాగం భారత స్వాతంత్ర పోరాటంలో ఎంతోమంది యువతకు ప్రేరణగా నిలిచింది. దేశ స్వాతంత్రం కోసం చేసిన అలుపెరుగని పోరాటం, ఆత్మవిశ్వాసం ప్రతి భారతీయ యువకుడికి ఆదర్శం" అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భీమ్లా నాయక్, నూరి అలివేలు, సునీత, కళ్యాణి, జబీన్, నందిని తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు భగత్ సింగ్ పోరాటాన్ని గమనించి, ఆత్మవిశ్వాసంతో దేశ సేవలో ముందడుగు వేయాలని ఆకాంక్షించారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం,నిత్యవసర సరుకులు వస్తువులు పంపిణీ..




ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/ వరంగల్ :
యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో డీజిల్ కాలనీ,కాజీపేట , హనుమకొండ జిల్లాకు చెందిన మలుగు పవన్ కుమార్ – వెన్నెల దంపతుల కూతురు మలుగు ప్రణవి హ్యాపీనెస్ కోసం మలుగు పవన్ కుమార్ – వెన్నెల దంపతుల సహకారంతో లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్ ఆటోనగర్ , వరంగల్ లో ఉన్న చిన్నారులకు రైస్ బ్యాగ్ చాలెంజ్ – 125 లో భాగంగా 25కేజీల రైస్ , నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మలుగు పవన్ కుమార్ – వెన్నెల,మలుగు ప్రణవి , మలుగు ప్రణతి,మలుగు ప్రణవ్,పులి కిరణ్ కుమార్ , పులి అభినవ్ నాగ్,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్,అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన,జ్యోతి,భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్,చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని నిధులైనా తీసుకురావడానికి సిద్ధంగా ఉంది

**–పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.**



ప్రజా స్వేచ్ఛ /పరకాల
పరకాల నియోజకవర్గంలోని పరకాల టౌన్ మరియు రూరల్ లోని వివిధ గ్రామాలకు చెందిన 40 మంది 40లక్షల 4640 వేల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు శనివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు అధికారులు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చెక్కులను అందజేశారు. పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని పరకాల శాసనసభ్యులు రేవురి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేద ప్రజలకు అండగా కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ పథకాలు నిలుస్తున్నాయని అన్నారు. గత 10 సంవత్సరాల బి ఆర్ స్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన సంక్షేమ పథకాలు కూడా అవినీతికి పాల్పడిందని అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఇబ్బందులుగా ఉన్న ప్రతి పేదవాడి ఆదుకోవాలనే సంకల్పంతో గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న కళ్యాణ లక్ష్మి & షాది ముబారక్ చెక్కులు కూడా మంజూరు చేసి అందించిన సీఎం రేవంత్ రెడ్డి కి లబ్ధిదారి తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు.

## మంచి నీటి సహాయకుల నాలుగు రోజుల శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

**–పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు.**




ప్రజా స్వేచ్ఛ /పరకాల
తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పతకం ద్వారా పరకాల నడికుడ మండలాల 24 గ్రామాలలో మంచినీటి సహాయకులకు ఏర్పాటు చేసిన నాలుగు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించే ఉద్దేశ్యంతో గ్రామంలో మంచినీటి సహాయకులకు శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి శిక్షణ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వారికి సర్టిఫికేట్ లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు.యస్.డిప్యూటీ. ఈ.మధుకుమార్, ఏ.ఈ.ఈ రమణయ్య, గ్రిడ్ ఏ.ఈ నాగరాజు, నడికుడ, పరకాల మండలాలకు సంబందించిన మంచినీటి సహాయకులు హాజరైనారు.

# బెస్ట్ టూరిస్ట్ అవార్డ్స్ ప్రదానోత్సవం





ప్రజా స్వేచ్ఛ
పర్యాటక రంగం అంతర్జాతీయ సామాజిక, సంస్కృతిక, రాజకీయ, ఆర్థిక వికాసానికి దోహదపడే విషయాలను ప్రస్తావిస్తారని తెలంగాణరాష్ట్ర మాజీ పర్యాటక శాఖ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్త పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం హైదరాబాద్ సైఫాబాద్ లోని ది అన్మోల్ కాటినెంటల్ హెూటల్ నందు ప్రపంచ పర్యాటక దినోత్సవం ఘనంగా జరిగింది. అనంతరం బెస్ట్ టూరిస్ట్ అవార్డుగ్రహీతలు మీర్ అహ్మద్ ఆలీ (నైస్ టూర్ ట్రావెల్స్), డాక్టర్ బోగ కోదండపాణి (సావరిన్ ఎస్టేట్స్– మల్టీ ట్రేడర్స్), డి.రఘు రామ్ (శ్రీ బాలాజీ ట్రేడర్స్), ఎన్.విలాస్ (హైదరాబాద్ హాలీడేస్) లను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమానికి కళారత్న,లయన్, డాక్టర్ ఎస్.పి.భారతి సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ముందుగా జరిగిన కవిసమ్మేళనం, సాస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈకార్యక్రమంలో మురళీమోహన్ రాజు, ఎస్.రామచంద్రరావు, సర్వేపల్లి గోపి కృష్ణ, వి.వి.మహేశ్వరరావు, చేవూరు విష్ణు వర్ధన్, డాక్టర్ రాధా కుసుమ, వై.చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జాషువా కవిత్వం దళిత ఉద్యమాలకు దిక్సూచి

**–కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్**




ప్రజా స్వేచ్ఛ /హన్మకొండ ప్రతినిధి
జాషువా కవిత్వం దళిత ఉద్యమాలకు దిక్సూచి అని గుర్రం జాషువా 129 వ జయంతి సభలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ పేర్కొన్నారు.కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గుర్రం జాషువా 129వ జయంతి కార్యక్రమం హన్మకొండ అంబేద్కర్ సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగిన సభలో సంపత్ మాట్లాడుతూ...భారతీయ సమాజంలో పాతుకుపోయిన కుల పీడనను తీవ్రంగా నిరసిస్తూ ఆయన రాసిన గబ్బిలం అనే కావ్యం భారతదేశంలోని కుల వ్యవస్థకు అద్దం పడుతుంది. జాషువా భారతదేశంలో కుల వ్యవస్థను,సాంఘిక దురాచారాలను ఖండిస్తూ గొప్ప సాహిత్యాన్ని సృష్టించాడని, సామాజిక అసమానతలు తీవ్రంగా ప్రశ్నించి నాటి అగ్రవర్ణ వ్యవస్థను ఎదిరించాడని అన్నారు. తెలుగు సాహిత్యంలో ఘనత వహించిన చాలామంది కవులు,రచయితలు వీధిలో తిష్ట వేసి చెత్త గురించి మాట్లాడారు కానీ తమ ఇంటిని ఆవరించిన బూజు గురించి మాత్రం పట్టించుకోలేదు,ఇందుకు భిన్నంగా జాషువా స్వీయలోపములను అర్థం చేసుకొని, సాంఘిక అన్యాయాలను ఖండిస్తూ గొప్ప సాహిత్యాన్ని సృష్టించాడు.మానవ మనుగడకు అడ్డువచ్చే విత్రుహాలను జీవించే హక్కును కాలరాచే కుట్రలను వ్యతిరేకించి వాటిని ఎదుర్కొనే శక్తి యుక్తులను తన కవిత్వం ద్వారా ప్రచారం చేశారు.విశ్వనాథ కృష్ణ శాస్త్రి, శ్రీశ్రీ లాంటి ఉద్దండ కవి పండితులు ఏర్పరిచిన సాహిత్య దృక్పథాలకు భిన్నంగా ప్రత్యామ్నాయ కవిత్వాన్ని ఆవిష్కరించాడు. బుద్ధుడు, క్రీస్తు, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహానీయులు అందించిన ఉమ్మడి భావజాల స్ఫూర్తి కి జాషువా కవిత్వం ఆదర్శంగా నిలిచింది.ఆయన రచించిన క్రీస్తు చరిత్ర అనే గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరించింది.కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డుతో ఆయనను సత్కరించింది.అలాంటి మహానీయుని రచనల ప్రభావంతో అనేక ఉద్యమాలు, ముఖ్యంగా దళిత ఉద్యమాలకు ఆయన రచనలు ప్రేరణగా నిలిచాయని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని రాబోవు కాలంలో ప్రశ్నించే తత్వం అలవర్చుకొని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్,రేణికుంట్ల చందర్,జన్ను సాంబయ్య, దాసరి నరేష్,కనుకం సదానందం,ఒంటెల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుంది

**–డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ...**







ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/ వరంగల్
సికింద్రాబాద్ హరిహర కళాభవన్ లో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమశాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,కోదండరామ్, విమలక్క,వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో నేను భాగస్వాముడిని అయినందుకు గర్వపడుతున్నాను. ఎంతోమంది వారి పిల్లలను కుటుంబ సభ్యులను కోల్పోయారు.ఎంతో మంది ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ కోసం అహర్నిశలు శ్రమించి తెలంగాణ ఉద్యమంలో మేము భాగస్వాములమే అని ఉద్యమానికి ప్రాణం పోసి ఉద్యమంలో పాల్గొని ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా నిలబడి కొట్లాడి ఎన్నో కేసులు కుటుంబంలో ఎన్నో ఇబ్బందులు ఉన్న ఉద్యమంలో పాల్గొని లాఠీ దెబ్బలకు వెన్నుచూపకుండా ముందడుగు వేస్తూ తెచ్చుకున్న తెలంగాణ భాగస్వాములైన ఉద్యమకారులందరికి ఉద్యమాభివందనాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రిలు అందరూ కూడా తెలంగాణ ఉద్యమకారులను తప్పకుండా కాపాడుకుంటారని డాక్టర్ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ 33 జిల్లాల ఉద్యమకారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కొత్త ఆలోచనలపై దృష్టి పెట్టాలి

**–పింగిలి కాలేజి ఫ్రెషర్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...**





ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/ వరంగల్
విద్యార్థులు కొత్తదనంతో అలోచించి నూతన ఆవిష్కరనలపై దృష్టి పెట్టాలని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హన్మకొండ వడ్డేపల్లి లోని పింగిలి జూనియర్ కాలిజిలో ఏర్పాటు చేసిన ఫ్రేషేర్స్ డే కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త విద్యార్థులకు ఆప్యాయంగా స్వాగతం పలకడమే ఈ పార్టీ ప్రధాన లక్ష్యం అని,ఇలాంటి పార్టీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి వారి సృజనాత్మకతను పెంపొందిస్తాయన్నారు. మానవత్వంతో కూడిన ప్రవర్తనతో పాటు వినయ విధేయతలు, విశ్వాస పూర్ణమైన నడవడికను అలవరచుకోవాలని, ఉన్నత స్థాయిలో ఆలోచనలు ఉండాలని, ఎక్కడ ఉన్న తల్లి దండ్రులను,గురువులను మరవరాదని అన్నారు. ఫ్రెషర్స్ డే అనేది జూనియర్లు తమలో దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శించే వేదిక అని,ఈ ఫ్రెషర్ పార్టీ ద్వారా ప్రారంభ మరియు ఇప్పటికే ఉన్న విద్యార్థుల ప్రతిభను అన్వేషిస్తాయన్నారు.సత్ప్రవర్తనతో తోటి విద్యార్థుల పట్ల స్నేహ భావంతో మెలుగుదాం. మన కళాశాల నిబంధనలను పాటిస్తూ, క్రమశిక్షణతో, ఉన్నతమయిన విద్యాబుద్దులు నేర్చుకోని మనమందరం జీవితంలో ఉన్నత శిఖరాలధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏ. నాగరాజు, డివిజన్ అధ్యక్షులు తాళ్ళపల్లి స్లుధాకర్, ఏ. పున్నం చందర్, తాళ్ళపల్లి మేరీ, మండల సమ్మయ్య, మొహమ్మద్ ముస్తాక్ నేహాల్, పింగిలి,

## బిజినెస్

# భారీగా పెరిగిన చమురు కంపెనీల ఆదాయం.. సామాన్యులకు ఊరట కలిగించేరేమీ..?!

## జియోతో బీఎస్ఎన్ఎల్ పోటీ పడనుందా? ఇప్పటి వరకు ఎన్ని టవర్లో తెలుసా?




ఇటీవల ఇతర టెలికాం కంపెనీలు తమ టారిఫ్‌లను పెంచిన తర్వాత బీఎస్ఎన్ఎల్ సబ్‌స్క్రైబర్ బేస్ పెరిగింది. ఈలోగా బీఎస్ఎన్ఎల్ తీసుకున్న చొరవ దాని ప్రజాదరణను పెంచుతుందని భావిస్తున్నారు. ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ కూడా పోటీని ఎదుర్కొనే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు.బీఎస్ఎన్ఎల్ 14,500 అడుగుల ఎత్తులో 4%+% నెట్‌వర్క్‌ను అందించిన సంగతి తెలిసిందే. లడఖ్‌లోని మారుమూల ప్రాంతాలకు నెట్‌వర్క్ చేరుతోంది. ఇటువంటి ప్రాంతాల మధ్య 'కనెక్టివిటీ'ని పెంచుతోంది.దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 35,000కు పైగా 4జీ టవర్లను ఏర్పాటు చేసినట్లు కేంద్ర ప్రసార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు.జూన్ 2025 నాటికి లక్ష టవర్లను ఏర్పాటు చేయాలన్నది లక్ష్యం. ఇందుకు ప్రభుత్వం కూడా సహకరిస్తోంది. ఈ సంస్థకు ప్రభుత్వం 6000 కోట్ల ఆర్థిక సహాయం అందించింది. ఈ నెట్‌వర్క్ అరుణాచల్ ప్రదేశ్‌లోని మలాపు నుండి లడఖ్‌లోని ఫోబ్రాంగ్ వరకు విస్తరించి ఉంది.ట్రాయ్ డేటా ప్రకారం, జూలై 2024లో బీఎస్ఎన్ఎల్‌కి 29.4 లక్షల మంది కొత్త సబ్‌స్క్రైబర్లు వచ్చి చేరారు. ఈ రోజుల్లో ఇతర కంపెనీల కస్టమర్ల సంఖ్య తగ్గింది. జూలై నెల నుండి బీఎస్ఎన్ఎల్ చందాదారుల సంఖ్య క్రమంగా పెరగడం ప్రారంభమైంది. జూలై మొదటి 15 రోజుల్లో 15 లక్షల మందికి పైగా బీఎస్ఎన్ఎల్ కనెక్షన్ తీసుకున్నారని అధికారులు చెబుతున్నారు. అప్పటి నుండి సంస్థ అభివృద్ధి చెందడం ప్రారంభించింది.

దేశానికి చెందిన చమురు కంపెనీల లాభం భారీగా పెరిగింది. మార్చి నుంచి పెట్రోల్‌పై లీటర్‌కు రూ.15, డీజిల్‌పై రూ.12 లాభం వస్తున్నది. ఈ సమయంలో ముడి చమురు బ్యారెల్‌కు 84 డాలర్ల నుంచి 72 డాలర్ల దిగువకు చేరింది. వాస్తవానికి కంపెనీలు ధరలను తగ్గించి ప్రజలపై భారాన్ని తగ్గించేందుకు చాలా అవకాశం ఉన్నది. ముడి చమురు ధర బ్యారెల్‌కు 71.31 డాలర్లకు చేరింది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పడుతుండగా.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం రూ.60వేలకోట్ల దిగుమతి బిల్లు ఆదా కానున్నది. అయినా ధరలను తగ్గించేందుకు ఆసక్తి చూపడం లేదు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు కావాలంటే లాభాలు ఇవ్వొచ్చని.. చాలాకాలంగా ధరలు స్థిరంగా ఉంటున్నాయని ఐసీఆర్ఏ నివేదిక పేర్కొంటున్నది. ఇన్వెస్ట్‌మెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ నివేదిక ప్రకారం.. మార్చి నుంచి క్రూడ్ ధర 12శాతం పతనమైంది.సౌదీ అరేబియా ధరలను తగ్గించేందుకు సిద్ధమవుతోందని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలో రాబోయే కాలంలో ధరలు మరింత తగ్గే




అవకాశం ఉంది. దేశీయ ఆయిల్ కంపెనీల లాభాలు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. క్రూడాయిల్ బ్యారెల్‌కు డాలర్ తగ్గితే భారత్‌కు దిగుమతి బిల్లులపై వార్షికంగా రూ.13వేలకోట్లు ఆదా అవుతుంది. ఆర్థిక సర్వే 2024 ఈ ఆర్థిక సంవత్సరంలో ముడి చమురు సగటు ధర బ్యారెల్‌కు 84 డాలర్లుగా ఉండవచ్చని అంచనా వేసింది. అయితే, ప్రస్తుతం బ్యారెల్‌కు 70 నుంచి 75 డాలర్ల మధ్య పలుకుతున్నది. ఇదే సమయంలో ధరలను స్థిరీకరించినట్లయితే ఈ ఆర్థిక సంవత్సరంలో భారత్ మరింత బిల్లును మరింత ఆదా చేయగలదని నిపుణులు పేర్కొంటున్నారు. ఫలితంగా ద్రవ్యోల్బణం తగ్గుతుందని.. పెట్టుబడులకు అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. దేశానికి చెందిన ప్రధాన మూడు చమురు కంపెనీలు భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం, ఇండియన్ ఆయిల్ సంస్థలు 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.81వేలకోట్ల లాభాన్ని ఆర్జించాయి. ఇందులో ఇండియన్ ఆయిల్ రూ.39,619 కోట్లు, భారత్ పెట్రోలియం రూ.26,673 కోట్లు, హిందుస్థాన్ పెట్రోలియం రూ.14,694 కోట్లు వెనుకేసుకున్నాయి.

# భారత మార్కెట్లోకి రోల్స్ రాయిస్ కలినాన్ సిరీస్-2

**-ప్రారంభ ధర రూ.10.50 కోట్లు**

అల్ట్రా లగ్జరీ కార్ల దిగ్గజం రోల్స్ రాయిస్.. భారత మార్కెట్లోకి కలినాన్ సిరీస్-2 కార్లను తీసుకువచ్చింది. రెండు కొత్త వేరియంట్లలో కలినాన్ సిరీస్ 2, బ్లాక్ బ్యాడ్జ్ కలినాన్ సిరీస్ 2 పేరుతో వీటిని విడుదల చేసింది. ఈ కార్ల ప్రారంభ ధరలు వరుసగా రూ.10.50 కోట్లు, రూ.12.25 కోట్లు (ఎక్స్‌షోరూమ్)గా ఉన్నాయి. 6.75 లీటర్ వీ12 ఇంజన్‌తో కూడిన ఈ సూపర్ లగ్జరీ ఎస్‌యూవీ కార్ల డెలివరీలు ఈ ఏడాది చివరి (క్యూ4)లో ప్రారంభించనున్నట్లు రోల్స్ రాయిస్ వెల్లడించింది.



ఆసియా పసిఫిక్ రీజియన్‌లో రోల్స్ రాయిసకు భారత్ ఎంతో కీలకమైన మార్కెట్ ఉందని, దీంతో ఈ మోడల్స్‌ను ఇక్కడ విడుదల చేసినట్లు రోల్స్ రాయిస్ మోటార్ కార్స్ రీజినల్ డైరెక్టర్ ఇరేన్ నిక్కిన్ తెలిపారు. ప్రస్తుతం భారత్‌లో రోల్స్ రాయిస్ కార్లను కొనుగోలు చేసిన వారిలో 90 శాతం మంది సొంతంగా డ్రైవింగ్ చేసుకుంటూ వెళుతుండగా కేవలం పది శాతం మంది మాత్రమే డ్రైవర్ సేవలు పొందుతున్నారని ఇరేన్ చెప్పారు. కాగా 2010లో తమ కార్లను కొనుగోలు చేసే వారి సగటు వయసు 56 ఏళ్లుగా ఉండగా ప్రస్తుతం ఇది 43 సంవత్సరాలకు తగ్గిందని తెలిపారు.

# లివింగ్‌స్టోన్ ఊచకోత.. ఒకే ఓవర్‌లో 28 రన్స్

ఇంగ్లండ్ స్టార్ ఆల్ రౌండర్ లియాన్ లివింగ్ స్టోన్ ఊచకోత చూపించాడు. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ వేసిన ఓవర్లో లివింగ్‌స్టోన్ 28 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగిన వన్డే మ్యాచ్‌లో 39వ ఓవర్‌లో స్టార్క్ వేసిన ఓవర్‌లో లివింగ్‌స్టోన్ నాలుగు సిక్సర్లు, ఒక ఫోర్ బాదాడు. అందులో వరుసగా మూడు సిక్సర్లు కూడా ఉన్నాయి. వన్డే క్రికెట్‌లో ఏ ఆస్ట్రేలియన్ బౌలర్ ఇన్ని పరుగులు సమర్పించలేదు. ఇంతకుముందు సైమన్ డేవిస్, క్రెయిగ్ మెక్‌డెర్మాట్, జేవియర్ డోహెర్టీ, ఆడమ్ జంపా, కామెరాన్ గ్రీన్ అత్యధికంగా ఒక ఓవర్‌లో 26 పరుగులు ఇచ్చారు. 27 బంతుల్లో మూడు ఫోర్లు, ఏడు సిక్సర్ల సాయంతో 62 పరుగులతో లివింగ్‌స్టోన్ అజేయ ఇన్నింగ్స్‌తో ఇంగ్లండ్ 39 ఓవర్లలో ఐదు వికెట్లకు 312 పరుగులు చేసింది. వర్షం కారణంగా ఈ మ్యాచ్‌ను 39 ఓవర్లకు కుదించారు. బెన్ డకెట్ 62 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్స్ సాయంతో 63



పరుగులు, కెప్టెన్ హ్యారీ బ్రూక్ 58 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్సర్ సాయంతో 87 పరుగులు, జామీ స్మిత్ 28 బంతుల్లో 1 సాయంతో 39 పరుగులు చేశారు. కాగా.. ఆస్ట్రేలియా బౌలింగ్‌లో ఆడమ్ జంపా 66 పరుగులిచ్చి రెండు వికెట్లు తీశాడు. స్టార్క్ ఎనిమిది ఓవర్లలో 70 పరుగులు ఇచ్చాడు. ఇదిలా ఉంటే.. మిచెల్ మార్ష్, మ్యాక్స్‌వెల్, హేజిల్‌వుడ్‌లకు తలో వికెట్ పడగొట్టారు. 313 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా.. 24.4 ఓవర్లలో 126 పరుగులకు కుప్పకూలింది. దీంతో ఇంగ్లండ్ 186 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆస్ట్రేలియాకు చెందిన ఏడుగురు బ్యాటర్లు రెండంకెల స్కోరును నమోదు చేయలేకపోయారు. స్టీవ్ స్మిత్ (5), జోష్ ఇంగ్లిస్ (8), మార్నస్ లాబుషాగ్నే (4), గ్లెన్ మాక్స్‌వెల్ (2), స్టార్క్ (3లి) ఉన్నారు. కెప్టెన్ మార్ష్ 28, ట్రావిస్ హెడ్ 34 పరుగులు చేశారు. వీరిద్దరూ జట్టుకు శుభారంభం అందించి 52 బంతుల్లో 68 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అయితే హెడ్ ఔట్ అయిన వెంటనే ఆస్ట్రేలియన్ జట్టు కుప్పకూలింది. ఇంగ్లండ్ తరఫున మాథ్యూ పాట్స్ నాలుగు వికెట్లు తీయగా, బ్రైడన్ కార్సే మూడు, జోఫ్రా ఆర్చర్ రెండు వికెట్లు తీశారు. ఆదిల్ రషీద్‌కి ఒక వికెట్ దక్కింది. ప్రస్తుతం సిరీస్ 2-2తో సమంగా ఉంది.

# సడన్‌గా మైదానం నుంచి హొటల్ చేరిన భారత్ జట్టు

గ్రీన్ పార్క్ స్టేడియంలో భారత్-బంగ్లాదేశ్ మధ్య టెస్టు సిరీస్ చివరి మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో ఇప్పటి వరకు పెద్దగా ఆట ముందుకు సాగలేదు. మొదటి రోజు ఆటలో వర్షం కారణంగా మ్యాచ్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ కారణంగా 35 ఓవర్లు మాత్రమే వేయగలిగారు. అదే సమయంలో, ఆట రెండవ రోజు కూడా వర్షం ఆధిపత్యం కొనసాగించింది. కాన్పూర్‌లో శనివారం ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తోంది. దీని కారణంగా ఆట ఇంకా మొదలుకాలేదు. ఇదిలా ఉంటే టీమిండియాకు సంబంధించిన ఓ పెద్ద వార్త బయటకు వచ్చింది. కాన్పూర్‌లో ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో రెండో రోజు ఆటలో ఆటగాళ్లు వార్మప్‌కు కూడా మైదానంలోకి రాలేకపోయారు. రెండు జట్లూ తమ డ్రెస్సింగ్ రూమ్‌లలో మాత్రమే కనిపించాయి. ఇదిలా ఉండగా వర్షం కారణంగా రెండో రోజు ఆట ఆలస్యంగా ప్రారంభం కావడంతో




భారత్, బంగ్లాదేశ్ జట్లు రెండూ హొటల్‌కు చేరుకున్నట్లు వస్తున్నాయి. వాస్తవానికి, నేల ఇప్పటికీ కవర్లతో కప్పబడి ఉంది. వాతావరణం కూడా బాగోలేదు. ఇటువంటి పరిస్థితిలో, ఈ రోజు ఆట ప్రారంభమయ్యే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని, అందుకే ఇరు జట్లు ఈ నిర్ణయం తీసుకున్నాయని నమ్ముతున్నారు. మొదటి రోజు కూడా వర్షం ఆటకు అంతరాయం కలిగించింది. మైదానం తడిగా ఉండడంతో గంట ఆలస్యంగా ప్రారంభమైన మ్యాచ్ తొలి సెషన్‌లో 26 ఓవర్లు బౌల్ అయ్యాయి. ఆ తర్వాత రెండో సెషన్ కూడా 15 నిమిషాల ఆలస్యంతో ప్రారంభమైంది. అయితే, రెండో సెషన్‌లో కేవలం 9 ఓవర్లు మాత్రమే వేయగలిగారు. ఆ తర్వాత వెలుతురు సరిగా లేకపోవడంతో ఆటను నిలిపివేయాల్సి వచ్చింది. మ్యాచ్ ఆగిపోయిన తర్వాత భారీ వర్షం కారణంగా ఆరోజు ఆట రద్దయింది. అంటే రోజంతా మొత్తం 35 ఓవర్లు మాత్రమే ఆడగలిగారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి బంగ్లాదేశ్ 35 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది. మోమినుల్ హక్ 40 పరుగులతో క్రీజులో ఉన్నాడు. అదే సమయంలో, ముష్ఫికర్ రహీమ్ కూడా 13 బంతుల్లో 6 పరుగులు చేసి నాటౌట్‌గా వెనుదిరిగాడు. మరోవైపు, తొలి రోజు ఆటలో భారత్‌కు అత్యంత విజయవంతమైన బౌలర్‌గా ఆకాశ్ దీప్ నిలిచాడు. 10 ఓవర్లలో 34 పరుగులు మాత్రమే ఇచ్చి ఇద్దరు బ్యాట్స్‌మెన్‌లను బలిపశువులను చేశాడు. దీని తర్వాత రవిచంద్రన్ అశ్విన్ మూడో వికెట్‌ను అందించాడు.

## స్పోర్ట్స్

## రెండోరోజు ఆట వర్షార్పణం...

భారత్-బంగ్లాదేశ్ జట్ల మధ్య రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా కాన్పూర్‌లోని గ్రీన్ పార్క్ స్టేడియంలో రెండో మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో రెండో రోజు ఆట వర్షం కారణంగా ఒక్క బంతి కూడా వేయకుండానే రద్దయింది. తొమ్మిదేళ్ల



తర్వాత ఇండియాలో ఈ పరిణామం చోటు చేసుకుంది. ఉదయం తేలికపాటి చినుకులు పడి.. ఆ తర్వాత భారీ వర్షం కురిసింది. దీంతో.. రెండవ రోజు గ్రీన్ పార్క్ స్టేడియంలో ఆట జరగలేదు. మొదటి రోజు కూడా వర్షం కారణంగా మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభమైంది. 35 ఓవర్ల ఆట తరువాత.. వర్షం కారణంగా ఆట రద్దు చేశారు. అంతకుముందు.. 2015లో దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో రోజంతా ఆడలేని పరిస్థితి ఏర్పడింది. 2015లో భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగిన నాలుగు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో రెండో మ్యాచ్‌లో వర్షం కారణంగా మ్యాచ్ డ్రా అయింది. బెంగళూరు వేదికగా జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన టీమిండియా కెప్టెన్.. ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 59 ఓవర్లలో అన్ని వికెట్లు కోల్పోయి 214 పరుగులు చేసింది. భారత్ 22 ఓవర్లలో 80 పరుగులు చేసినప్పటికీ ఆ తర్వాత మ్యాచ్ డ్రాగా ప్రకటించాల్సి వచ్చింది. ఇండియా వర్సెస్ బంగ్లాదేశ్ మ్యాచ్ విషయానికొస్తే.. రెండవ రోజు 11:15 గంటలకు వర్షం ఆగిపోయినప్పుడు గ్రౌండ్స్‌మెన్ మూడు సూపర్ సాపర్లను ప్రయోగించారు. వెలుతురు కూడా స్పష్టంగా లేదు.. దీంతో అధికారికంగా 2:15కి గేమ్‌ను రద్దు చేయాల్సి వచ్చింది. వాతావరణ శాఖ ప్రకారం.. ఆదివారం కూడా వర్షం పడే అవకాశం ఉంది. అయితే సోమ, మంగళవారాల్లో ఆకాశం నిర్మలంగా ఉంటుందని పేర్కొంది. ఈ క్రమంలో.. మ్యాచ్ డ్రా అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. తొలి రోజు వర్షం కారణంగా బంగ్లాదేశ్ 35 ఓవర్లు మాత్రమే ముగిసే సమయానికి మూడు వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది. భారత ఫాస్ట్ బౌలర్ ఆకాశ్ దీప్ బంగ్లాదేశ్ ఓపెనర్లు జకీర్ హసన్, షాద్మాన్ ఇస్లాంలను అవుట్ చేయగా.. రవిచంద్రన్ అశ్విన్ కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ శాంటో వికెట్ తీశాడు. తొలి టెస్టులో 280 పరుగుల తేడాతో విజయం సాధించిన భారత్ రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది.




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492